17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 25 జనవరి 2024 : పేజీలు 12

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పక్కాగా చేయండి

**-అధికారులను ఆదేశించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు పక్కాగా త్వరగా పూర్తిచేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటిలోని పోలీస్ పరేడ్ మైదానంలో భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్‌తో కలిసి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మాన్ మిగతా 2లో

## మదనపల్లెని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం


3వ

## మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి ప్రొద్దుటూరులో స్టేడియం నిర్మిస్తా


4వ

## మైనారిటీ నాయకునిగా ఎదిగిన కలిచర్ల ఇస్మాయిల్


4వ

## ఆలయ అభివృద్ధికి ఎంపీ విరాళం

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక నాయీబ్రహ్మణ వీధిలో వెలసిన త్యాగరాజుస్వామి ఆలయ అభివృద్ధికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రూ.2 లక్షలు విరాళం అందజేశారు. ఆ నగదును మంగళవారం వేంపల్లె నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వి.వెంకటరత్నంకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. నాయీబ్రహ్మణల కోరిక మేరకు వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీ హాల్ కు రూ.55 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం గాలిగోపురానికి ఎంపీ తనసొంత నిధులు విరాళంగా ఇవ్వడంతో నాయీ బ్రాహ్మణ సభ్యులందరూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆడుదాం ఆంధ్రతో గ్రామీణ క్రీడాకారుల

# ప్రతిభకు ప్రోత్సాహం

**-రాయచోటిలో ప్రారంభించిన ఎంఎల్ఏ, ఇంఛార్జి కలెక్టర్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్రతో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం కలుగుతోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్ అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రాయచోటి నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్ ప్రారంభించారు. ఆడుదాం ఆంధ్రలో భాగంగా నియోజకవర్గస్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. కబడ్డీ విభాగంలో రాయచోటి వర్సెస్ చిన్నమండెం, ఖోఖో విభాగంలో రాయచోటి వర్సెస్ లక్కిరెడ్డిపల్లి, వాలీబాల్ విభాగంలోరాయచోటి వర్సెస్ సంబేపల్లి గర్ల్స్, రాయచోటి వర్సెస్ సంబేపల్లి బాయ్స్ పోటిలను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలలో ఎమ్మెల్యే, ఇంఛార్జి కలెక్టరు, అధికారులు కొంతసేపుఆడి క్రీడాకారులును వారు ఉతేజపరిచారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన సీఎం జగన్ క్రీడలలో కూడా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపాలన్న మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. పారిశ్రామిక రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం నెంబర్ 1 స్థానంలో ఉందని, క్రీడల్లో కూడా రాష్ట్రం ముందంజలో ఉండాలన్నదే సీఎం జగన్ ధ్యేయమన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభావంతు లైన క్రీడాకారులని కనుగొని వారిని పెద్ద వేదికకు పరిచయం చేయడం. క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం యొక్క లక్ష్యమన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో మిగతా 2లో



## ఇనాం భూములకు పట్టాలు ఇవ్వడం

# రైతులకు ఎంతో ఉపయోగం

**- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి**

**దువ్వూరు, మేజర్ న్యూస్:** రైతులకు ఇనాం భూముల సంబంధించిన పట్టాలను పంపిణీ చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని మైదుకూరు శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులోని తహసిల్దార్ కార్యాలయంలో మండలములోనికి సంబంధించిన1026 మంది ఇనాం భూములను 1043 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని మదిరేపల్లె,కానగూడూరు, నీలా పురం, కృష్ణంపల్లె గ్రామాలలోని రైతులకు సంబం ధించిన భూములకు పట్టాలు పంపిణీచేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పంపిణీచేసిన అనంతరం మాట్లాడుతూ దువ్వూరు మండలంలో 1026 మంది "ఇనం" భూములు కల రైతులకు 19 కోట్ల రుపాయలు విలువ చేసే 1043 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శెట్టి పల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రరెడ్డి, తహసిల్దార్ రమాకుమారి, డిప్యూటీ తహసిల్దార్ అలీ ఖాన్,బాల నారాయణస్వామి, సర్పంచ్ దండు చెన్నరాయుడు, చిరాకి మహబూబ్ బాషా, వీఆర్వోలు వైకాపా నాయకులు పాల్గొన్నారు.





## జనసేన - టిడిపి కూటమిని ఆదరించండి

**- జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు విజ్ఞప్తి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీలో త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో జనసేన – టిడిపి కూటమిని ఆదరించాలని మదనపల్లె నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ప్రజలు విజ్ఞప్తి చేశారు. 46వ రోజు జనసేన – తెలుగుదేశం ప్రచారంలో భాగంగా పట్టణంలో స్థానిక వెంకటరమణ స్వామి గుడి పరిసరాలు అప్పారావు వీధి,పటేల్ వీధి పరిసర ప్రాంతాల్లో జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మరియు చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత మరియు పట్టణ అధ్యక్షులు నాయుని జగదీష్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్గాలు అభివృద్ధి చెందాలంటే టిడిపి – జనసేన అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు నాయుడు మేధస్సుకు పవన్ కళ్యాణ్ చురుకుతనం తోడైందని,అధికార వైకాపా పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దారం హరిప్రసాద్,కోటకొండ చంద్రశేఖర్ రెడ్డి రాయల్,ఆకుల శంకర,ధరణి,సోను,సుప్రీం హర్ష,వినయ్ కుమార్ రెడ్డి,చంద్ర,మాజీ రెవెన్యూ అధికారి గోపాల్,అనిల్,సాజిత్,మరియు పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## విజయకేతనం ఎగరవేసిన మహిళా ఖోఖో టీంను అభినందించిన ఎంపీడీవో



**వల్లూరు మేజర్ న్యూస్:** ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం–ఆంధ్రా క్రీడ పోటీల్లో వల్లూరు మహిళ కోకో టీం నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీల్లో గెలపొందడం జరిగిందని ఎంపీడీవో పి జయశ్రీ తెలిపారు. బుధవారం ఆ టీం మహిళ విభాగం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో జరగబోయే జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలన్నారు. వల్లూరు మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. పోరాట పటిమతో ముందుకు వెళితే తప్పక విజయం సాధిస్తారని సూచించారు. మిగతా విభాగాల్లో జరిగే క్రీడా పోటీల్లో కూడా బాగా రాణించి విజయం సాధించాలన్నారు.

## బీసీ వర్గాల పక్షపాతి తెలుగుదేశం పార్టీ

**-మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి**

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** బీసీ వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసి నా పార్టీ ఒక తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి అన్నారు బుధవారం నియోజకవర్గంలోని మైలవరం మండలం మైలవరం గ్రామంలో సాయిబాబా దేవస్థాన ప్రాంగణంలో జయహో బీసీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి నేటి వరకు బీసీ పక్షపాతి పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీ లకు బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ అనుబంధ కులాలకు సబ్సిడీ లోన్లు ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ కార్పొరేషన్ నిధులన్నీ పక్కదారి పట్టించి కార్పొరేషన్ నిర్వీర్యం చేశారన్నారు. గతంలో చేనేతలకు సబ్సిడీ రుణాలు,యాదవులకు గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించేలా రుణాలు మరియు ఇన్సూరెన్స్ ఇచ్చేవారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల కు మంచి చేయకపోగా బీసీల పైన దాడులు అధికమయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రబిసి సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సూర్య పెద్దిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మైలవరం మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పాపిరెడ్డి,మైలవరం మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చింతల పల్లె సమీపంలో బోల్తాపడ్డ మద్యం లారీ.



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని చింతలపల్లె గ్రామ సమీపంలో పోరుమామిళ్ల కంభం ప్రధాన హైవే రహదారిలో మద్యం లారీ బోల్తా పడ్డ విషయం వెలుగు చూసింది. వివరాల్లోకెళితే చిత్తూరు జిల్లా రేణిగుంట నుండి ప్రకాశం జిల్లా ఒంగోలుకు మద్యం సరఫరా చేస్తున్న లారీ అదుపుతప్పి బోల్తాపడటంతో మద్యం లారీ బోల్తా పడిన విషయం కలసపాడు స్టేషన్ నుండి పోలీసులు వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. పోరుమామిళ్ల నుండి చింతలపల్లి సమీపంలో చిన్న మోరి తూము వద్దకు వచ్చిన లారికి హఠత్తుగా ఎదురుగా బండి రావడంతో సైడ్ ఉన్న గుంత కనిపించకపోవడంతో ప్రమాదం జరిగిందని డ్రైవర్ తెలిపారు ఈ సంఘటన లో జరిగిన విషయంపై సంఘటన స్థలానికి చేరుకుని, పోలీస్ సిబ్బంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## యువతలో చైతన్యం రావాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** యువతలో చైతన్యం రావాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్ర పోషించాలని జీవన జ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అమరనాథరెడ్డి సూచించారు. బుధవారం నవ సమాజ నిర్మాణం కోసం ఓ యువత మేలుకో పేరుతో జీవన జ్యోతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో వన్ టౌన్ సర్కిల్ నుండి విజయకుమార్ సర్కిల్, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగింది. పట్టణంలోని జూనియర్ కాలేజి విద్యార్థులు దాదాపు 10,000 మందితో భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన జ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి, కరస్పాండెంట్ అమరనాథరెడ్డి మాట్లాడుతూ ఓ యువత మేలుకో పేరుతో తాము నిర్వహించే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం యువత చెడు వ్యసనాలు, జూదం బారిన పడకుండా కాపాడుకునే విధానంలో తల్లిదండ్రుల పాత్ర, విద్యావిధానంలో స్కూళ్లు, కాలేజీ ల పాత్ర వుందన్నారు. యువత వ్యసనాలు, అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా వుండాలని వివరించారు. సినిమాలు అధికంగా చూడటం, సెల్ ఫోన్ లో ఆటలు ఆడటం వలన ఇబ్బందులు పున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం



**(మొదటి పేజీ తరువాయి)** పోటీలకు నియోజకవర్గ స్థాయిలో తొలి స్థానంలో నిలిస్తే రూ. 35 వేలు, జిల్లాస్థాయిలో ప్రైజ్ మనీ రూ. 60 వేలు, రాష్ట్రస్థాయి ప్రైజ్ మనీ రూ. 5 లక్షలుగా ఉందని, అదే రెండో ప్రైజ్ విషయానికి వస్తే నియోజకవర్గస్థాయిలో రూ. 15 వేలు, జిల్లాస్థాయిలో రూ. 30వేలు, రాష్ట్ర స్టాయిలో రూ. 3 లక్షలుగా నిర్ణయించారని, ఇక మూడో ప్రైజ్‌గా నియోజకవర్గ స్థాయిలో రూ. 5వేలు, జిల్లాస్థాయిలో రూ. 10వేలు, రాష్ట్రస్థాయిలో రూ. 2 లక్షలుగా నిర్ణయించారన్నారు. బ్యాండ్మింటన్ డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి ప్రైజ్ మనీ నియోజకవర్గ స్థాయిలో రూ. 20వేలు, జిల్లాస్థాయిలో రూ. 35 వేలు, రాష్ట్రస్థాయిలో రూ. 2 లక్షలుగా నిర్ణయించారు. రెండో ప్రైజ్‌గా నియోజకవర్గస్థాయిలో రూ. 10వేలు, జిల్లాస్థాయిలో రూ. 20 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.లక్షగా.. మూడో ప్రైజ్ కింద నియోజకవర్గ స్థాయిలో రూ. 5వేలు, జిల్లాస్థాయిలో రూ. 10వేలు, రాష్ట్రస్థాయిలో రూ. 50వేలుగా నిర్ణయించారన్నారు. జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. క్రీడా స్పూర్తితో క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, ఆర్డీవో రంగస్వామి, డ్వామా పిడి మద్దిలేటి, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఎంపిడిఓ మల్ రెడ్డి, తహశీల్దార్ ప్రేమంత్ కుమార్, స్పోర్ట్స్ అధికారి చంద్రశేఖర్, ఆడుదాం ఆంధ్ర గేమ్స్ నియోజకవర్గ ఇంచార్జి నూకల నరసరాజు, కబడ్డీ కోచ్ షఫీ, డిఎస్డీఓ గౌస్ బాష, ఫిజికల్ డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పక్కాగా చేయండి

**(మొదటి పేజీ తరువాయి)** అహ్మద్ ఖాన్ పరిశీలించారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్ ను, డయాస్ ను పోలిస్, రెవెన్యూ, అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్ మెంట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. ఈ మేరకు మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేశారు. శాఖల ప్రగతిని చూపే శకటాల వివరాలను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ అంతా పరిశుభ్రంగా సిద్ధం చేయాలన్నారు. ప్రజలందరూ వేడుకలను వీక్షించే విధంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు

**వేముల మేజర్ న్యూస్:** రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించ వచ్చని పులివెందుల అరటి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి సుశీల పేర్కొన్నారు. బుధవారం సాయంకాలం వేముల మండలంలోని స్థానిక వేముల లో ఉన్నటువంటి మంజునాథ స్వామీ గుడి వద్ద ఉన్న టిటిడి మండపం నందు వేముల మండలం ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని సి.ఎస్.పురం కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు మూడు నెలలుగా అరటి పరిశోధన స్థానం ఆధ్వర్యంలో గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమాన్ని చేపట్టారు. పులివెందుల డివిజన్ లోని వేముల, పెద్దరంగ పురం, ఇప్పట్ల గ్రామాల్లో మూడు నెలలుగా ఉద్యాన రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా మంజునాథ స్వామి గుడి వద్ద విద్యార్థులు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుదవారం విద్యార్థులు ఏర్పాటుచేసిన సమావేశంలో అరటి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుశీల మాట్లాడుతూ రైతు సోదరులు సాగులో వ్యవసాయ అధికారులు సూచనలు పాటించడం వల్ల ఖర్చులు ఆదాతో పాటు దిగుబడులు పెరుగుతాయని తెలిపారు, సి యస్ పు రం కదిరి బాబురావు కళాశాల అసోసియేట్ డీన్ పి వీరన్న గౌడ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అఖిల్ బాబు ,శాస్త్రవేత్తలు నాగేంద్ర రెడ్డి,సునీల్, వేముల వి హెచ్ ఏ హారిక ,వేల్పుల వి ఏ ఏ అభిలాష్ రెడ్డి, వేముల పెద్ద రంగాపురం ఇప్పట్ల రైతు లు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

# నాలెడ్జ్ అసెస్మెంట్ ఒలింపియాడ్ ఎగ్జామ్‌లో శ్రీ చైతన్య బొల్లవరం విద్యార్థులు ప్రతిభ

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్:** న్యూస్ జాతీయస్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసెస్మెంట్ క్యాట్‌పరీక్షల్లో స్థానిక బొల్లవరం శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభచాటారు. బొల్లవరం బ్రాంచ్ నుంచి అత్యధిక క్యాష్ ప్రైస్ లు 3,000 రూపాయలు ఇద్దరికీ,2,000 రూపాయలు నలుగురికి ,మరియు 1,000 రూపాయలు 23 మంది



గెలుచుకున్నారు.ఈ పరీక్షల్లో 113 మంది గోల్డ్ మెడల్స్ 96 మంది మెరిట్ సర్టిఫికెట్లు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ వినోద్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైతన్య స్కూల్ ఏ.జీ.ఎం నాగిరెడ్డి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సబ్జెక్టు స్కిల్స్ ఇలాంటి ఒలింపియాడ్ పరీక్షలు వల్ల బయటకు వస్తాయని శ్రీచైతన్య పాఠశాలలో పాఠ్యాంశా విద్యతోపాటు ,పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని అంశాలను అదనంగా శిక్షణ ఇవ్వడం వలన ఈ ఒక్క బ్రాంచ్ నుంచే 37,000 రూపాయలు గెలుచుకున్నారని ఆయన తెలియజేశారు.ఈ పరీక్షల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మురళి, ఇన్చార్జులు సుధాకర్,నాగేంద్ర, వినయ్, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

**- వైసిపి ప్రభుత్వానికి మిగిలింది 2100 గంటలు మాత్రమే**

**- టిడిపితోనే యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు**

**- ప్రముఖ పారిశ్రామికవేత్త,తెదేపా యువనేత కె.అమరనాథ్ స్పష్టం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గంలో టిడిపిని బలోపేతంచేస్తూ ఎవరికి అవకాశం ఇచ్చిన సహకరించి గెలిపించు కోవడం జరుగుతుందని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త,యువనాయకులు అమరనాథ్,తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి రాటకొండ మధుబాబులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి మిగిలినది 2100 గంటలు మాత్రమేనన్నారు.మదనపల్లి పట్టణం అటు కర్ణాటక,ఇటు తమిళనాడు రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉండటం,ఉమ్మడి రాజధాని హైదరాబాదుకు మెరుగైన సంబంధాలు కలిగి వున్నా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే తమకెంత అని అడుగుతున్నారని,దీంతో కొత్తవి రాకపోగా వున్నవి తరలి వెళ్లిపోతున్నాయని నిప్పులు చెరిగారు.టిడిపి ప్రభుత్వం రాగానే మదనపల్లికి కొత్త పరిశ్రమలు తీసుకు వచ్చి వేలాది మంది యువతకి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు.అనంతరం ఆర్.జె.




వెంకటేష్ మాట్లాడుతూ అమర్నాథ్ పార్టీలో ఎలాంటి పదవి ఆశించకుండా ఎవరికి అవకాశం ఇచ్చిన వారి విజయానికి మద్దతుగా ఉంటామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆయనకు పారిశ్రామిక రంగంలో అనుభవం ఉండడం,ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామనడం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు శుభ సూచికమన్నారు.

ఈ నెల 27న పీలేరులో జరిగే చంద్రబాబు బహిరంగ సభకు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా వచ్చే శాసనసభ ఎన్నికలలో వైకాపా ప్రజా వ్యతిరేక పాలనను బంగాళాఖాతంలో కలపడానికి అందరూ నడుం కట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయల్ గణి,గండికోట గణేష్ మరియు పెద్దఎత్తున యువత పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

**నందలూరు, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి మోటారు సైకిల్,ఆటో నడిపినందుకు, నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోలార్ లత మోటార్ సైకిల్ నడిపిన వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష, ఆటో నడిపిన వ్యక్తికి ఏడు రోజుల శిక్షను విధించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కర్నూల్ జిల్లా, పత్తికొండకు చెందిన ఆవుల పులికొండ, కోడూరు చెందిన కోడూరు రాంబాబు లను డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో స్థానిక పోలీసులు కోర్టు నందు హాజరు పరచగా న్యాయమూర్తి ఒకరికి 4 రోజులు జైలు శిక్ష, మరొకరికి ఏడు రోజులు శిక్ష విధించగా, సదరు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం రాజంపేట సబ్ జైలుకు తరలించినట్లు స్థానిక పోలీసులు తెలిపినారు.

# రైతులు నీటి నమూనాలు చేయించుకోవాలి

**- వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి**

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** రైతులు నీటి నమూనాలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారము తన కార్యాలయంలో ఏవో అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ దువ్వూరు మండలంలోని బోర్ల కింద మరియు కుందూ నది పరివాహక ప్రాంతాల్లో సాగుచేసిన ఎండకారు వరి పంట వాతావరణ పరిస్థితి వల్ల మరియు బోర్లలోని నీటి వల్ల పైరు ఎర్రగా కావడం మరియు చనిపోవడం జరుగుతుంది. మరియు చనిపోవడం జరుగుతున్నది. కావున రైతులు సస్యరక్షణ చర్యలు అనగా జింక్ చిలామిన్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి మరియు 19:19:19 లు 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పైరు పైన పిచికారి చేయవలెను




అని ఏవో తెలిపారు. అలా వారం వ్యవధిలో రెండు సార్లు చేయవలెను.తరువాత పంటకు పెట్టిన నీరు బయటికి పారించి, ఒకరోజు ఆరబెట్టి మరియు కొత్త నీళ్లు పెట్టవలెను, అలా రెండుసార్లు చేయవలెను, ఉధృతి ఎక్కువగా ఉన్న పొలాలలో రైతులు గ్రామంలో ఉన్న గ్రామ వ్యవసాయ నాయకులను సంప్రదించి నీటి నమూనాలను, పైరుకు వాడే బోరు నీరు గాని మరియు వరిమడికాయలో ఉండే నీళ్లను పరీక్షకు పంపించి నమూనాలను పరీక్షించి ఏవైనా లవణాలు ఉన్నాయో దాని ఆధారంగా సస్యరక్షణ చర్యలు తెలియజేయబడును అని మండల వ్యవసాయ అధికారి అమర్నాద్ రెడ్డి తెలిపారు.

# వరద బాధితుల గృహాలకు బోరు ఏర్పాటు

**నందలూరు,మేజర్ న్యూస్:** రాజంపేట మండలంలోని పులపుత్తూరు గ్రామానికి చెందిన అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులకు పాటూరు గ్రామంలో ఒక్కొక్క కుటుంబానికి ఐదు సెంట్లు చొప్పున 47 కుటుంబాల వారికి స్థలం కేటాయించడం జరిగింది. ఇళ్ల నిర్మాణం కొరకు నీటి కొరత ఉండడంతో బోరును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి దృష్టికి బాధితులు సమస్యను తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయనపై అధికారులతో మాట్లాడి బోరును ఏర్పాటు చేశారు. బుధవారం పాటూరు గ్రామానికి వెళ్లి ఇండ్ల నిర్మాణాలను, బోరును పరిశీలించారు. బోరును ఏర్పాటు చేయించినందుకు అక్కడి ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా వర్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, సర్పంచ్ లు అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, జంబు సూర్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్, వైయస్సార్ సిపి నాయకులు హిమగిరినాథ్ యాదవ్, శ్రీను, శివశంకర్ రాజు, బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, విజయుడు, ఆర్ముగం విశ్వనాథ్, ఇలియాస్, లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,మందరం గంగిరెడ్డి, శివరామరాజు, ఉమామహేశ్వర్ రెడ్డి, చెర్లోపల్లి శివరాం రాజు, హర్షవర్ధన్ రెడ్డి , ఊటుక్కూరు రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత పోరాటమే "మునిరెడ్డి" ఆయుధం : ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**-ఘనంగా వెలవలిలో విగ్రహ ఆవిష్కరణ..**

**రాజుపాళెం మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు వెలవలి గ్రామానికి చెందిన స్వర్గీయ రావులమునిరెడ్డి సేవలు ప్రశంసనీయమని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం రాజుపాళెం మండలంవెలవలి గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు రావుల ముని రెడ్డి విగ్రహ ఆవిష్కరణ సభలో మైదుకూరు ఎమ్మెల్యే



రఘురామిరెడ్డి ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మునిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ రావుల మునిరెడ్డి సేవలు తన చిన్నతనంలోనే చూసానన్నారు వెలవలి గ్రామానికి తన కుటుంబానికి ఎనలేని అనుబంధం ఉందన్నారు. వ అలాంటి మహానుభావుని విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు రాష్ట్ర పోలీసు శాఖ డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి తండ్రి కవి రచయిత డాక్టర్ కసిరెడ్డి వెంకటపతి రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ రావులమునిరెడ్డి విగ్రహాన్ని రావులరామముని రెడ్డితో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా. వెంకటపతి రెడ్డి మాట్లాడుతూ ఇంకా పెద్ద ఎత్తున స్వర్గీయ రావులముని రెడ్డి విగ్రహావిష్కరణను జరిపి ఉండాల్సి ఉందన్నారు. స్వాతంత్రం సిద్ధించేందుకు చేసిన పోరాటం ఆయన సేవలకు గుర్తుగా



స్మారకమందిరం నిర్మించాలని సూచించారు. ఆ మందిరం నిర్మాణానికి తన వంతుగా లక్ష రూపాయలు అందజేస్తానని ప్రకటించారు. సభ కార్యక్రమం అనంతరం స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ రావులమునిరెడ్డి కుమారులు రావుల హనుమారెడ్డి రావుల సుధాకర్ రెడ్డి తమ్ముని కుమారుడు రావుల రామ మునిరెడ్డి లకు ఘనంగా సన్మానం నిర్వహించారు వీరితోపాటు అడ్వకేట్ ముడిమల కొండారెడ్డిని సన్మానించారు ఇంఛార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి, దువ్వూరు మండల ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి రూరల్ సీఐ రమణారెడ్డి, ఎస్ ఐ తులసి నాగప్రసాద్, ఏఎస్ఐ సుబ్బారెడ్డి, వ్యాఖ్యత ప్రభు కుమార్, పదవి విరమణ చెందిన ప్రధానోపాధ్యాయులు శివశంకర్ రెడ్డి చెన్నారెడ్డి లక్ష్మిరెడ్డి గంగరాజు రిటైర్డ్ ఇంజనీర్ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి బుధవారం పలువురు పరామర్శల నిమిత్తం పలు పంచాయతీలలో పర్యటించారు. జుంజరపెంట పంచాయితీ సర్పంచ్ భూదేవి అనారోగ్యానికి గురై ఇప్పుడిప్పుడే కోరుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఉదయం సర్పంచ్ ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిపై పరామర్శించి త్వరగా పూర్తి గా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆమె భర్త చిన్న రాయుడును ఓదార్చారు. అనంతరం గోపి దిన్నె పంచాయితీ కొత్తపల్లిలో సీనియర్ నాయకుడు సర్వే నరసింహారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు.

ఎమ్మెల్యే నరసింహారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి వారిని ఓదార్చి నరసింహారెడ్డి మృతి తీరని లోటని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మల్లయ్య కొండ ఆలయ కమిటీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు ప్రోత్సహించరాదు

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్** న్యూస్ బాలికల కు విద్య ఆరోగ్యం పౌష్టికా హారం సరిగా అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని బాల్య వివాహాలు ప్రోత్సాహిం చరాదని హింసను ఎదుర్కొనే శక్తిని ఇవ్వాలని బాల బాలికలు సమాన మని చెప్పడం జాతీయ బాలికా దినోత్సవం ప్రధాన ఉద్దేశం. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ సెంటర్ నందు బుధవారం జరిగిన జాతీయ



బాలికా దినోత్సవం సందర్భంగా కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.హనీఫ్ బాబ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ క్రిష్ణమ్మ సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్ సీహెచ్ఓ నాగేంద్ర ఆరోగ్య కార్యకర్తలు నాన్సిరాణి,చంద్రశేఖర్ అంగన్వాడీ కార్యకర్త రామసుబ్బమ్మ డీఈఓ ప్రసన్న,ఆశా కార్యకర్తలు స్వర్ణలత, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాలలో ముందుకు రావాలి

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, జనవరి 24: తంబళ్లపల్లె బుధవారం స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో సిడిపిఓ నాగవేణి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు క్రీడలు పలు రంగాలలో ముందుకు రావాలని బాలికలు పూర్తి చైతన్యం పొంది బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని జెండర్ సమానత్వం పొందాలని, ముఖ్యంగా బాలికలు ఆరోగ్యపరమైన సమస్యలను అధిగమించి పోషకాహారం తీసుకోవడంలో పలు సలహాలు సూచనలు చేశారు. నేటి సమాజంలో బాలికలు విద్యలో ఉన్నత స్థాయిలో రాణించి క్రీడల్లో సైతం తమ సత్తా చాటి అందరికీ ఆదర్శవంతంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ సూపర్వైజర్లు, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నేడు పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ రాక



**రాయచోటి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కన్వినర్ల సమావేశానికి నేడు గురువారం ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజంపేట పార్లమెంటరీ కో– ఆర్డినేటర్,డాక్టర్ ఎన్ తులసి రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన బుధవారం నేటి దినపత్రిక సూర్య విలేకరికి చరవాణి ద్వారా సమాచారం అందించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమ నియోజకవర్గాల సమస్యలు, సలహాలు, సూచనలను అందించాలని ఆయన చెప్పారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు




**చిన్నమండెం మేజర్ న్యూస్:** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన బాలికల హక్కులపై బుధవారం నిర్వహించిన వ్యాచరించిన పోటీలలో చిన్నమండెం మండలం మల్లూరు గ్రామం జడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించినట్లు హై స్కూల్ హెడ్మాస్టర్ తెలిపారు జిల్లా స్థాయిలో అన్నమయ్య జిల్లాలో బుధవారం నిర్వహించిన పోటీలలో బి చిట్టి ప్రథమ బహుమతి బి జోష్ణ ద్వితీయ బహుమతి సాధించడంతో జిల్లా వైద్యాధికారి వారికి బహుమతి అందిస్తూ అభినందించారు. మల్లూరు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు చిట్టిని మరియు జోష్నాని విద్యార్థి విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# పంట నమోదుకు ఈకేవైసీ తప్పనిసరి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని వెలిద%శీ%డ్ల రైతు భరోసా కేంద్రంలో రబి సీజన్లో పంట నమోదు అయిన రైతుల ఈ కేవైసీ జరుగుతున్న ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతు లింగాల మండలంలోని ప్రతి ఆర్ బి కే లో కూడా రబి సీజన్లో పంట సాగు చేసిన ప్రతి రైతు యొక్క పంటను ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరిగింది. ఇంకా ఎవరైనా పంట ఉండి ఈ క్రాప్ బుకింగ్ కానీ యెడల సంబందిత ఆర్ బి కే సిబ్బందిని కలిసి పంట నమోదు చేసుకోవాలని తెలియచేసారు. అలాగే పంట నమోదు అయినా ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలి. ఎందుకంటే ఈ కేవైసీ చేస్తేనే పంట ఇన్సూరెన్స్ గాని, ఇన్పుట్ సబ్సిడీ, మద్దతుధర గాని తదితర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయ అధికారి రమేష్ రైతులకు వివరించారు.

# 26న గణతంత్ర దినోత్సవం వేడుకలు

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక ప్రొద్దుటూరు డివిజన్, చుట్టు పక్కల మండలాలు, మరియు గ్రామాలలో ఉన్న మాజీ సైనికులు, గత 2018 నుండి ప్రొద్దుటూరు డివిజన్ లో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఏర్పడినప్పటి నుండి గణతంత్ర దినోత్సవం జరుపుకొను చున్నాము, ఈ నెల 26 కూడా బాగా జరుపూ కోవాలనీ అసోసియేషన్ నిర్ణయించింది., ప్రతి మాజీ సైనికుడు, వీరనారి మనులు మరియు సర్వీస్‌లో ఉన్న లీవ్ మీద వచ్చిన సైనికులు అందరికీ గణంత్ర శుభాకంక్షలు, ప్రతి ఒక్క సైనికుడు మరియు వీరనారి మణులు మరియు సభ్యత్వం లేనివారు కూడా అందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము. ఈ కనుక ఉదయం 6.30కి గాంధీ రోడ్డులో గాంధీకి నివాళులు అర్పించి అక్కడనుండి సుభాష్ చంద్రబోస్‌కి కూడా నివాళులు అర్పించి, మున్సిపల్ గ్రౌండ్‌కు చేరుకుని ఉదయం 7.30 కి జెండా వందనం చేసి, అనంతరం, జనగణ కార్యక్రమం తదుపరి కార్యక్రమం ఉంటుందని ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షులు సైనిక సంక్షేమ సంఘం నేట్ల బాల వీరారెడ్డి తెలిపారు.

# జగనన్నా ఆరోగ్యసురక్ష వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** స్థానిక పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో పెద్దమ్మ చెట్టు దగ్గర ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జగనన్నా ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్యశిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు డా. కీర్తిరెడ్డి(సర్జన్), డా. హేమంత్ (చిన్న పిల్లల), డా.ఎన్ హిమబిందు, డా. దినేష్బాబు, ఆఫ్తాల్మిక్ అధికారి ఎం.ఎస్ తేజలు పాల్గొని వైద్యపరీక్షలు చేశారు. ఈ శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి సందర్శించి వార్డులోని ప్రజలందరు ఆరోగ్యపరంగా వైద్యసేవలు పొందాలని తెలిపారు. ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలను అందించామని తెలిపారు. అవసరమైన వారికి మందులను అందజేశారు.ఈ శిబిరంలో 386మందికి వైద్యపరీక్షలు చేసి ఇద్దరిని కంటి ఆపరేషన్ లు, అవసరమైనవారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎంపీ సుబ్బారెడ్డి, సచివాలయం సెక్రటరీ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ నాయకునిగా ఎదిగిన కలిచర్ల ఇస్మాయిల్

**-సేవకు చిరునామా -ఆదర్శాలకు పర్యాయపదం**

**-ఉదారతకు నిదర్శనం -న్యాయకత్వానికి ప్రతీక**






**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** సొంతలాభం కొంత మానుకుని పొరుగువాడికి తోడుపడ వోయి..! మహాకవి గురజాడ అప్పారావు రాసిన కవిత కలిచర్ల ఇస్మాయిల్ కు బాగా వర్తిస్తుందని చెప్పవచ్చు.నేటి ఆధునిక సమాజంలో గోరంత సహాయం చేసి కొండంత ప్రచారాన్ని ఆశించే అత్యాశ పరులు ఎందరో ఉన్నారు. లక్ష రూపాయలను విరాళ మిచ్చి నూరు రూపాయల ప్రచారం కూడా వద్దనే వ్యక్తులు కొందరే. వారిలో అగ్రగామి మైనారిటీ యువనేత, తంబళ్లపల్లె నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ మహమ్మద్ ఇస్మాయిల్ వురఫ్ కలిచర్ల ఇస్మాయిల్ ఒకరు. కులమతాలకు అతీతంగా సేవ చేయగల ఉదారత్వం కొందరికే ఉంటుంది. వారిలో అగ్రగణ్యుడు కలిచర్ల ఇస్మాయిల్. భగవంతుడు జన్మనిచ్చిన దానికి సాటి మనిషికి ఏదోరకంగా సేవచేయాలనే తలంపుతో ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించి అనేక రకాల సంఘ సేవ కార్యక్రమంలో అందించాలనే సంకల్పంతో వివిధ సంఘాల కార్యక్రమాలలో పాల్గొంటూ ముందుకు దూసుకుపోతున్న ఇస్మాయిల్ తనకంటూ నియోజకవర్గంలో చెరగని ముద్ర వేసుకున్నారు. తన సమాజసేవ ద్వారా స్థానిక మైనార్టీ సోదరులకు చేరువవుతున్నారు. ప్రజా సమస్యల్ని తీర్చాల్సింది ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడ కుండా సమ స్య ఉన్నదంటే అక్కడికి చేరుకొని దానిని తన భుజస్కందాలపై వేసుకొని సమస్య పరిష్కారా నికి ఇటు నాయకులకు, జిల్లా అధికారులకు కలుపుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్య నేతలను స్వాగతం పలుకుతూ అందరికీ తలలో నాలుకల మసలు తున్న వ్యక్తి ఇస్మాయిల్. 1970 లో బీబిజాన్ పీరాసాహెబ్ పుణ్య దంపతులకు మే 10వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా గాండ్లపెంటలో జన్మించారు. ఉర్దూ మీడియం బి.ఏ., వరకు చదువుకుని సర్ ఖాజీ బాధ్యతతో పాటు ప్రజలకు వివిధ సేవా కార్యక్రమాలు అందిస్తూ కలిచర్ల బిడ్డగానే స్థిరపడి పోయారు. మానవసేవే మాధవ సేవ అనుకున్న ఆయన కుల మతాలకు అతీతంగా పెద్ద మండ్యం మండలం సిద్దవరం లోని శ్రీరాముని ఆలయ నిర్మాణం కోసం ఉచితంగా వంద సిమెంట్ మూటలు, కడ్డీలను అందించి, మరో ఆలయానికి పంచ రంగులు వేయడానికి కావలసిన ఆర్థిక సహా యాన్ని అందించి ఆప్రాంత ప్రజల మన్నన లను పొందారు. అలాగే పాపేపల్లి గుడిసా చెరువులో నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి కావలసిన ఇటుకలు, సిమెంటు ఖరీదు చేసి ఉచితంగా అందజేసి ఆప్రాంత ప్రజల అభిమానాన్ని దోచుకున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పేద ముస్లిం ఆడబిడ్డల పెళ్లిళ్లకు వెండి, బంగారు నగల ఆభరణాలను చిరుకానుకగా ఇచ్చి వందల వివాహాలు జరిపించి వారి హృదయాల్లో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుని మైనార్టీషాన్ కలిచర్ల ఇస్మాయిల్‌గా గుర్తింపు పొందారు.వివిధ ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలతో పాటు కరోనా కష్టకాలంలో పేదలకు ఆహారాన్ని అందించారు, 2015లో కలిచర్ల హైస్కూల్ రక్షణ గోడకు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించి ఆ పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థుల అభిమాన పాత్రుడయ్యాడు. అలాగే 50 మంది వెలుగు విద్యార్థులకు డ్రెస్సులు వితరణ చేసిఆదర్శాలకుపర్యాయపదంగా మారారు. పెద్దమండెం మండలం వెలిగళు తుర్కపల్లెలోని షాది మహల్ కొరకు 100 మూటలు, కలిచర్ల ఈద్గా నిర్మించుటకు సహాయ సహ కారాలు అందించారు. నిరుపేదలైన 50 మందికి నెల నెల 300 రూపాయలు చొప్పున పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి 2016లో ప్రారంభించి న్యాయకత్వానికి ప్రతీకగా నిలిచిన ఇస్మాయిల్ విషయం అందరికీ తెలిసిందే. పెద్దమండెం మండలంలోని సుగాల తాండలో గుడి నిర్మించుటకు ఆర్థిక సహాయం చేసి తాండ గిరిజనుల మనసులను గెలుచుకుని ఉదారతకు నిదర్శనంగా నిలుస్తుంది. నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు కలిచర్ల ఇస్మాయిల్ ఆశాజ్యోతి గా మారారు. బడుగు బలహీన వర్గాలవారికి సేవలు అందిస్తున్న ప్రజల మనిషి ఇస్మాయిల్ అందరి ప్రశంసలు ఉంది సేవకు చిరునామా, ప్రతిరూపం గా మారారు.



# మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి ప్రొద్దుటూరులో స్టేడియం నిర్మిస్తా

**- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలలో వైసీపీ తిరిగి అధికారంలోకివచ్చి, తాను ఎమ్మెల్యేగా గెలిచి ప్రొద్దుటూరులో స్టేడియం నిర్మిస్తాననిఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలి పారు. బుధవారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా విద్యా, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వలేదని, కానీ వైసీపీ ప్రభుత్వ హయాంలో అమ్మబడి, నాడు నేడుతో విద్య, ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి నూతన ఒరవడికి తెరలేపిందని వివరించారు. తాను గతంలో తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో 50 లక్షల స్వంత నిధులతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. ప్రొద్దుటూరు



క్రీడాకారులను ఉత్పత్తి చేసే కర్మాగారం కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గా క్రీడాకారులను ప్రోత్సాహిస్తానని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైసీపీ తిరిగి అధికారంలోకి వచ్చి, తాను ఎమ్మెల్యే గా గెలిచి ప్రొద్దుటూరు లో స్టేడియం నిర్మిస్తానని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక 7వ వార్డు స్వరాజ్య నగర్ లో 27 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు, కాలువల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించామన్నారు. అభివృద్ధి కోసం వైసీపీ ఎల్లవేళల కృషి చేస్తోందని వివరించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన నాలుగున్నర సంవత్సరాల కాలంలో, మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటైన రెండున్నర సంవత్సరాల కాలంలో 7వ వార్డులో 90 లక్షలతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. గత పాలకులు విస్మరించిన ఎన్నో అభివృద్ధి పనులు తాము పూర్తి చేశామన్నారు. జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి త్రాగు నీరు అందుతోందన్నారు. కావున జరిగిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు రానున్న ఎన్నికలలో ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్ గుర్రం లావణ్య, తదితర కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# రా.. కదలిరా సభ విజయవంతం చేద్దాం


గ్రామంలో టిడిపి నాయకులతో జయచంద్రారెడ్డి..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె టీడీపీ నాయకులు జయచంద్రారెడ్డి బుధవారం తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి అనంతరం ఈనెల 27న పీలేరులో జరిగే తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా జాతీయ టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు ప్రజలు జన తరంగమై స్వచ్ఛందంగా కదలి రావాలని సభ కార్యచరణ గురించి చర్చించారు. అనంతరం తంబళ్లపల్లి మండలం గుండ్లపల్లి పంచాయతీలో జయచంద్ర రెడ్డి సుడిగాలి పర్యటన చేసి ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పల కరిస్తూ వారి క్షేమ సమాచారాలు అడిగి ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో అండగా నిలబడి సమస్యల పరిష్కారానికి మీ వెంట నడుస్తానని హామీ ఇచ్చారు. మనతోపాటు మన భావితరాల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని ఆదరిం చాలని ఇందులో భాగంగా పీలేరులే జరిగే బహిరంగ సభకు హాజరు కావాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్రం తో పాటు నియోజకవర్గంలో అరాచక, దౌర్జన్య పాలన కొనసాగుతోందని తంబళ్లపల్లె అభివృద్ధి కోసం భవిష్యత్తులో ప్రతి రైతుకు పంటకు గిట్టుబాటు ధరలు, పారిశ్రామిక వాడలతో జీవనో పాధి అవకాశాలు, విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగ అవకాశాలు, అణగారిన వర్గాల ప్రజలు ప్రశాంత జీవితం గడపడానికి మీ సహకారంతో ముందు నిలబడి ఈ అసమర్థ వైకాపా పాలనను తరిమి కొడదాం అన్నారు. మన కష్టాలు తొలగిపోవా లంటే కచ్చితంగా తెలుగుదేశం పార్టీని గెలిపిం చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డికి ప్రతి గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఆయన వెంట బత్తిని జనార్ధన్ రెడ్డి, మార్కోరి ఆంజనేయ రెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, మాధవరెడ్డి, మైనార్టీ నాయకుడు నూరుల్లా, టిడిపి బూత్ కన్వీనర్ శివారెడ్డి, హైకోర్టు అడ్వకేట్ చంద్రశేఖర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, గంగిరెడ్డి, శివకుమార్, గులాం, మధుకర్ నాయుడు, రెడ్డప్ప నాయుడు, దాసిరిపల్లి హరినాథ్ రెడ్డి, కేశవులు, గంగులప్ప, కదిరప్ప, ఉత్తన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం ఐదు సచివాలయాలు తమ పంచాయతీ పరిధిలో ఉండగా, 6273 వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు.



# క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచాలి

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి


బ్యాటింగ్ ఆడి ఆటలను ప్రారంభిస్తున్న నరేన్ రామాంజల రెడ్డి..

**కమలాపురం మేజర్ న్యూస్:** ఆడుదాం–ఆంధ్రా నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలు కూడా ఎంపికై విజయం సాధించాలని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం కమలాపురంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ఆయన తనయుడు యువనేత పోచంరెడ్డి నరేన్ రామాంజులరెడ్డి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలకు టాస్ వేశారు, అనంతరం జరిగిన పోటీల్లో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, నరేన్ రామాంజులరెడ్డి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. యువ నాయకుడు ముందుగా బ్యాట్ చేత బట్టి క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముడు, ఎంపీడీవో జ్యోతి, మండల వైసిపి అధ్యక్షులు ఉత్తమ రెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోల్ల శ్రీనివాసులు రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, జడ్పీ సభ్యులు సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు కేశవరెడ్డి, సిఎస్ నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పుల్లారెడ్డి, మహమ్మద్ సాదిక్, మైనార్టీ కార్పొరేషన్ సభ్యులు హితాయుతుల్లా,వైసిపి రాజోలి వీరనారాయణరెడ్డి, వార్డు మెంబర్ రాజోలి నిఖిల్ రెడ్డి, మర్రి సుబ్బన్న, సురేష్ యాదవ్, నాగేంద్ర యాదవులు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

# డ్వాక్రా మహిళల జీవితాల్లో సీఎం జగన్ వెలుగులు : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి




**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** పట్టణంలోని డ్వాక్రా మహిళల జీవితాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులు విడుదల చేసి వారి జీవితాల్లో వెలుగు నింపారని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా విడుదల సందర్భంగా సంబరాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూమహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ సార్ కృషి చేశారని వైయస్సార్ పథకం ద్వారా పొదుపు మహిళల రుణమాఫీ నగదును నాలుగు విడతల్లో విజయవంత విడుదల చేశారని జమ్మలమడుగు శాసనసభ్యులు డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి పేర్కొన్నారు వైయస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ ఆసరా నాలుగో విడత నిధులను పొదుపు మహిళల ఖాతాలో జమ చేశారు ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయం నందు బుధవారం నాడు ఉదయం 11 గంటల నుండి మెప్మా మరియు డిఆర్డిఏ శాఖల ద్వారా నాలుగో విడత ఆసరా కార్యక్రమమును జయప్రదం చేసినందుకు మెప్మా ఉద్యోగులను మరియు డిఆర్డిఏ ఉద్యోగులను అభినందించడం జరిగినది మరియు మాట నిలబెట్టుకున్న సీఎం మొత్తం రుణమాఫీ చేస్తానంటే నమ్మబుద్ధి కాలేదు కానీ ఇచ్చిన మాట ప్రకారము నాలుగో విడతల్లో మా మహిళ సంఘాలకు సంబంధించిన రుణాన్ని పూర్తి మొత్తాన్ని నాలుగో విడతలలో78.94 లక్షల అక్క చెల్లెమ్మలకు 25.571 కోట్లు లబ్ది వైయస్సార్ ఆసరా మా ఖాతాలలో జమ చేసి మహిళా సాధికారత స్వాలంబనకు సువర్ణ కాంతులు నింపిన మన సీఎం జగనన్న జై జైలు అని సభ మహిళలందరూ జై జైలు చేయడము ఎంతో ఆనందదాయకముగా ఉన్నదని డాక్టర్ సుధీర్ రెడ్డి ఆనందమయమై మహిళల ద్వారా సీఎం సార్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అనంతరం మెప్మా అర్బన్ మార్కెట్ తిలకించడం జరిగినది మరియు కాపుస్ట్రీట్ లోని పట్టణ ప్రగతి యూనిట్ గౌరవ చైర్ పర్సన్ శివమ్మ పిడి సార్ చేతులమీదుగా ప్రారంభించడం అయినది ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ శివమ్మ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి సురేష్ రెడ్డి సార్ మండల స్పెషల్ ఆఫీసర్ కోఆర్డినేట్ ధన ఆంజనేయ వైస్ చైర్ పర్సన్ సింగరయ్య మైనార్టీ నాయకుడు భాషా సంఘాల సభ్యులు ఎస్ మున్ని దేవి సరోజమ్మ వారి యొక్క విజయగాతాలను తెలియజేశారు. మెప్మా అధికారి ఎల్ గంగులయ్య సి ఓ రసులమ్మ ఉషారాణి డివో శ్రీనివాసులు ఏపిఎం గురుకుమార్ వెంకటసుబ్బయ్య ఆర్పిలు ఆల్ మెంటర్లు స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అవసరానికి మించి ఎరువులు వేయకూడదు

## ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మురళీకృష్ణ..



**వల్లూరు మేజర్ న్యూస్ :** వరి పంట పొలంలో అవసరానికి మించి ఎరువులు వాడకం కాంప్లెక్స్ ఎరువులు పై పాటుగా వేయడం వల్ల పంటలో కాండం కుళ్ళు తెగులు ఆశించి మొక్కలు చనిపోవడం గుర్తించామని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మురళీకృష్ణ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కొట్లూరు గ్రామంలో సాగు చేసిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రైతులకు పలు సూచనలు అందించారు. ఇలాంటి తెగులు సోకకుండా రెండు రోజులు పాటు పొలంలో నీటిని పూర్తిగా తీసివేసి ఎండ పెట్టాలన్నారు. ఆ తర్వాత ఒక లీటర్ నీటికి ఒక ఎంఎల్ ప్రొపి కొనజోల్ లేదా రెండు ఎంఎల్ హెక్సా కొనజోల్ మందును పిచికారి చేయాలన్నారు. రైతు శిక్షణ కేంద్రం డైరెక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ పొలంలో మరుగునీరు తీసివేసేందుకు కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట రకాలను సరైనవి ఎంపిక చేసుకొని పంట సాగు చేయాలన్నారు. జింక్ సల్ఫేట్ తప్పనిసరిగామూడుపంటలసాగుఅనంతరంవేసుకోవాలనితెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి, రైతులు పాల్గొన్నారు

# ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న వైసీపీ ప్రభుత్వం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నదని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక శ్రీరాములపేటలోని ఆయన కార్యాలయంలో సుమారు 3.5 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ముగ్గురు తమ వైద్యానికి అయిన ఖర్చులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు 3.5 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేదల ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ, ఆరోగ్యశ్రీ లో లేని చికిత్సలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తూ పేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోదరుడు ఆర్. ప్రసాద్, నీలపాల రాముడు తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ రవి ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ ప్రచార కార్యక్రమం

## పులివెందుల మార్పు రావాలి అంటే టిడిపి రావాలి

## ఒక్క అవకాశం మా రెడ్డి రవీంద్రనాథ రెడ్డి బీటెక్ రవిని గెలిపించండి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి ఆయన సతీమణి లతా రెడ్డి ఇరువురు భవిష్యత్తు గ్యారంటీ బాబు షూరిటీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. బుధవారం ఉదయం పుల్లారెడ్డి హాస్పిటల్ నుండి చిన్ననా రూమ్స్ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని , తనను గెలిపించాలని కోరుతున్నారు. ఆయన సతీమణి మాట్లాడుతూ తన భర్తకు ఒక అవకాశం ఇవ్వాలని పులివెందుల పట్టణంలోని ఓటర్లనుకోరుతున్నారు. ఈకార్యక్రమంలోపులివెందులమున్సిపాలిటీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.



## జిల్లా రాజకీయాలపై మాజీ మంత్రితో బండి జకరయ్య ,వేలూరు శ్రీనివాసరెడ్డి భేటీ



**పులివెందుల మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ జిల్లా రాజకీయ స్థితిగతులపై పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి జకరయ్య, కాంగ్రెస్నాయకులుమాజీ మంత్రి అహ్మదుల్లాతో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు వైయస్సార్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ బలాబలాలు ,స్థితిగతులపై చర్చించారు. ఏ ఏ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది ,ఆ నాయకుల గురించి వారి పరిస్థితుల గురించి అహ్మదుల్లా శ్రీనివాసరెడ్డి, జకరయ్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా జిల్లాలో బలం పుంజుకుని గెలుపు వైపు అడుగులు వేసేలా ప్రజలతో మమేకమయ్యే పరిస్థితిల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీలోని నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి నాయకులు వారి పనితీరు గురించి , వేలూరు శ్రీనివాసరెడ్డి బండి జకరయ్య, అహ్మదుల్లాకు పూర్తిగావివరించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు బాషా , మండల అధ్యక్షులు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్యే గడపగడపకు కార్యక్రమం

**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని నల్లగుట్టలోనేడు(గురువారం) ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మనప్రభుత్వంకార్యక్రమంజరుగుతుందనిఈకార్యక్రమంఉదయం7 గంటలకుప్రారంభమవుతుందనిఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతి నిధులు,జెడ్పీటీసీసభ్యులు,మార్కెట్యార్డ్చైర్మన్,మండలకన్వీనర్,మండల నాయకులు,ఆర్బికేచైర్మన్,సర్పంచులసంఘం అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్,వైస్ ఎంపీపీలు,సర్పంచులు,ఎంపీటీసీలు,ఆర్బికేడైరెక్టర్స్,మార్కెట్ యార్డ్డైరెక్టర్స్, అన్నిశాఖలఅధికారులు,కార్యదర్శులు,వైఎస్ఆర్సీపీ నాయ కులు,కార్యకర్తలు పాల్గొనివిజయవంతంచేయాలని ఎంపీడీవో పోలప్ప విలేకరులకు తెలిపారు.

## కమిటీ సభ్యులను సన్మానించిన రాష్ట్ర కార్యవర్గం



**రైల్వే కోడూరు మేజర్న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులైన వారిని సన్మానించినందుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పనతల సురేష్కి, అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్రాజుకి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. అలాగే మాకు ఈ పదవులు ఇప్పించి , మాకు రావడానికి కృషి చేసి నందుకు జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్కి , జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్కి ప్రత్యేక దన్వవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబులవారిపల్లెలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** నియోజకవర్గం ఓబులవారి పల్లె మండలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో బుధ వారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఓబుల వారిపల్లి ,చిట్వేలి రెండు జెట్ల మద్య ఆటలపోటీలను ప్రారంభించి,ప్రభుత్వ విప్ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఇరువురికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యకర్మంలో పట్టణం అధ్యక్షుడు సిహెచ్ రమేష్బ,మండల కన్వీనర్ సుధాకర్ రాజు,సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, వైస్సార్సీపీ మండల లీగల్ సెల్ చైర్మన్ సురేషబాబు,సీఐ ముదుసూదన్ రెడ్డి,తల్లెం భరతకుమార్ రెడ్డి ,ఎంపీడీఓ జాశ్వ, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ద్రోహి సీఎం జగన్ రెడ్డి

### ఆసరా పేరుతో అక్క చెల్లెమ్మలకు టోకరా – టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** బుధవారం నాడు రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆసరా పేరుతో ఆంధ్ర రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు టోకరా పెట్టి కల్లబొల్లి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలోని మహిళలకు తీరని ద్రోహం చేశాడని ఆరోపించారు.ముఖ్యంగా రెండు లక్షల మంది మహిళలపై వారి భర్తలపై తప్పుడు కేసులు బనాయించి అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేశాడని, అంతేకాకుండా అందరి పిల్లలకు బాల్యం నుంచే చదువు చెప్పిన అంగన్వాడీల పై కేసులు బనాయించి వారిని రోడ్డున పడేశారని ధ్వజ మెత్తారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించి నిత్యవసర వస్తువులు కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి డ్వాక్రా సంఘానికి పసుపు కుంకుమ కింద పదివేల రూపాయలు చంద్రబాబు ఇస్తే ఇది అవసరం లేదంటూ జగన్మోహన్ రెడ్డి కోర్టుకు వెళ్లి రద్దు చేయించారని తెలిపారు.ఎన్నికల ముందు ప్రతి సంఘానికి 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని వాగ్దానాలు చేసిన జగన్ రెడ్డి అధికా రంలోకి వచ్చిన తర్వాత మూడు లక్షల రూపాయలకు కుదించడం దారుణం అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని న్యాయ పోరాటం చేస్తే వారిపై కేసులు బనాయించి వారి ఉద్యోగాలను తొలగిస్తామని హెచ్చరిస్తూ జీవోలు జారీ చేయడం చూస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అసలు సిగ్గు ఉందా అని ఎద్దేవా చేశారు.45 సంవత్సరాలకే పింఛన్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వయసులో ఉన్న ఏ ఒక్కరికైనా పింఛను ఇచ్చారా అని ప్రశ్నించారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతలకు, చేతివృత్తుల వారికి 50 సంవత్సరాలకే పింఛను చంద్రబాబు ఇచ్చారని గుర్తు చేశారు. మొట్టమొదటగా చంద్రబాబు మహిళల కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు కూడా మంజూరు చేశారని, అటువంటి డ్వాక్రా సంఘాలను ఈరోజు జగన్మో హన్ రెడ్డి నిర్వీర్యం చేశారని తెలిపారు.ఆయన చెల్లెలు షర్మిలను చంద్రబాబే కాంగ్రెస్ కు పంపించాడని వైసిపి నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జగన్ రెడ్డి ఇంట్లో తాత నుంచి మనవడి వరకు 30 పదవులు ఇచ్చిందని అటువంటి పార్టీని జగన్మో హన్ రెడ్డి విస్మరించి ప్రత్యేక పార్టీ పెట్టుకోవడం చూస్తుంటే తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్లుగా ఉందని ఆరోపించారు.మీ ఇంటిలో అన్నాచెల్లెళ్ల సమస్యలను మా అధినేత చంద్రబాబుపై రుద్దడం మీకు ఎంత మాత్రం తగదని తెలిపారు. మహిళలకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మేలు జరిగిందా? వైసిపి హయంలో మేలు జరిగిందా అన్న విషయంపై దమ్ముంటే స్థానిక ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ కూడా డిబేట్లు పెట్టాలని దానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎన్నికల ముందు మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తన అనుచరులతో విచ్చలవిడిగా నాసిరకం మద్యాన్ని తయారు చేసి వాటిని పేద ప్రజల కు విక్రయిస్తూ వారి ప్రాణాలతో జగన్ రెడ్డి చెలగాటం ఆడారని ఆరోపించారు.మహిళలు మీరు చేసిన ద్రోహాలన్నింటినీ గుర్తుపెట్టుకుని ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో నిన్ను చిత్తుచిత్తుగా ఓడించి రాష్ట్రం నుంచి తరిమికొడతారనిజోష్యంచెప్పారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగబోవు వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** మండలంలోని రాయచోటి వేంపల్లి రోడ్డు మార్గంలోనికోర్టుఎదురుగానేడునిర్వహించబోవువైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్రెడ్డి, జడ్పిటిసి రమాదేవి,మాజీ ఎంపీపీ రెడ్డయ్య కోరారు.గురువారం స్థానిక కోర్టు ఎదురుగా ఏర్పాటు చేయనున్న వైయస్సార్ ఆసరా కార్యక్రమ ఏర్పాట్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అవుతున్నట్లు వారు తెలియజేశారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా ఇస్తున్న ఆసరా కార్యక్రమాన్ని అక్క చెల్లెమ్మలఖాతాలోకి జమచేసి మాట నిలబెట్టుకున్న జగనన్న కు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని కార్యక్రమాన్నివిజయవంతంచేయడానికి మహిళలు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులుపెద్దఎత్తునతరలిరావాలనివారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు,సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నదండ్లూరులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



**యర్రగుంట్ల మేజర్న్యూస్ :** మండలంలోని చిన్నదండ్లూరు గ్రామంలో బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బిరామిరెడ్డి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చింతలపూడి రాముడు ఆధ్వర్యంలో 50 కుటుంబాల పార్టీ తెలుగుదేశం పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైకో వైసిపి ప్రభుత్వం గజ్జగించే సమయం ఆసన్నమైందని వివరిస్తూ రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోఅభివృద్ధిరెండుసంక్షేమపథకాలుఒకే పార్టీపై నడిపించే నాయకులు చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ జయ రాం రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్రెడ్డిజనసేనపార్టీమండల కోఆర్డినేటర్ జగదీశ్ రాయల్ చిన్నదండ్లూరు గ్రామపంచాయతీ నాయకులు, సుధాకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గోపాల్, వెంకటరమణ రెడ్డి,మండల మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, జన్మదిన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిత పోస్టర్లు ఆవిష్కరించిన జనసేన నాయకులు అతికారి దినేష్




రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ బుధవారం పట్టణ పరిధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన మహిళా సాధికారత, ప్రతి రైతన్న కు కొండంత భరోసా భావితరాల భవిష్యత్ యువతి యువకులకు అండగా జనసేన పార్టీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రతి ఆడపడుచుకు అండగా ఉంటుందని తెలిపారు. భ్రూణ హత్యలు నిషేధించి బాలిక విద్యను ప్రోత్సహించాలని, స్త్రీ చదువుకుంటే కుటుంబానికి వెలుగునిస్తుందని తెలిపారు. భావితరాల భవిష్యత్తు యువతి, యువకుల చేతుల్లో ఉందని.. వారికి నాణ్యమైన విద్యా బోధనలు నేర్పించి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రోత్సాహం అందిచ్చి యువతి యువకులకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ కృషి చేస్తుందని అన్నారు ఆ విధంగా చిన్నతనం నుంచే మహిళల పట్ల గౌరవ మర్యాదలు కలిగేటట్లు తల్లిదండ్రులు పిల్లల్ని పెంచాలని సూచించారు. జనసేన పార్టీ అధ్య క్షులు పవన్ కళ్యాణ్ అదేవిధంగా దేశంలో ప్రతి ఒక్కరికి అన్నం పెట్టే ప్రతి రైతన్నకు కొండంత భరోసా జనసేన పార్టీ నిలుస్తుందని రాష్ట్రంలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసి నష్టం వచ్చి అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులను సొంత నిధులతో మూడు వేల మంది రైతు కుటుంబాలను కుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చి ఆదుకున్న మంచి వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అటువంటి వ్యక్తిని ఆదరించాలన్నారు అన్నం పెట్టే రైతన్నను, మహిళామూర్తులను దైవ సమానులుగా చూడాలని అనేక వేదికలుగా పలు మార్లు ప్రస్తావించడం మహి ళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని సూచిస్తుందని ఇటువంటి విషయాలను ప్రజలు గ్రహించి ఆయనకు మద్దతుగా నిలవాలని తెలిపారు. జనసేనాని బాటలోనే జనసైనికులు కూడా నడుచుకుంటూ మహిళలు, వృద్ధులు, పేదల పట్ల కరుణా భావంతో మెలగాలని సూచించారు. జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రణాళిక అబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసును ప్రతి ఒక్క ఇంటికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఈ పోస్టర్లను రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అంటించడం జరుగుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు రంజిత్ కుమార్, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు కొట్టే శ్రీహరి, కొండలగారి రవి, కొట్టే హరీష్, రత్నం, మస్తాన్, మల్లెల హరిష్, శివ, సునీల్ గౌడ, పాల్గొన్నారు

# ఆడపిల్లలకు స్వేచ్ఛ, చదువు ,భద్రత అవసరం

## జాతీయ బాలికలా దినోత్సవం సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి వెల్లడి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంజాతీయ బాలిక దినోత్సవం ర్యాలీలోఆడపిల్లను స్వేచ్ఛగా చదివించి, ఎదగనిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఐసిడిఎస్ చిట్వేల్ ప్రాజెక్టు సీడీపీఓ రాజేశ్వరి తెలిపారు. జాతీయ బాలికా దినోత్సవంలో భాగంగా స్థానిక చిట్వేల్ లోని జడ్పీ హైస్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం తో పాటు ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ భారత దేశంలో బాలికల్లో జరుగుతున్న అసమాన తలపై అవగాహన కల్పిం చేందుకు విద్య, ఆరోగ్యం, పోషకాహా రం వంటి విషయాల్లో బాలికలకు బాలుర తో సమానంగా అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఆమె తెలి పారు. సమాన అవకాశాలే కాక బాలికల హక్కుల గురించి మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నేటికీ బాల్య వివాహాలు ,లింగ వివక్ష, బాలికలపై హింస వంటి ఎన్నో సమస్యలు ఆడపిల్ల ఎదుగుదలకు అవరోధాలుగా నిలుస్తున్నాయన్నారు. బాల్యవివాహాన్నిషేధానికి బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. ఎక్కడ ఇబ్బంది వచ్చినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 10 98 కాల్ చేస్తే వెంటనే న్యాయం జరుగుతుందని ప్రతి విద్యార్థిని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బేటి బచావో బేటి పడావో నినాదంతో ప్రభుత్వాలు ఇప్పటికే ఆడపిల్ల ఎదుగుదలకు, చదవనివ్వడానికి అవకాశాలను పెంపొంది స్తున్నారని తెలిపారు. అనంతరం జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ భారత మొదటి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ మొదటగా ప్రధాని అయిన జనవరి 24 ను జాతీయ బాలిక దినోత్సవం గా 2008 నుండి ప్రతి ఏటా ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తూ రావడం ఆనవాయితీగా జరుగుతోంద న్నారు. ఆడపిల్లకు చదువు, దాంతోపాటు ఉద్యోగం తప్పనిసరి అన్నారు. విద్యా రంగంలో ఆడపిల్లదేపై చేయిగా ఉంటుందన్నారు.తదనంతరం బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞను విద్యార్థులందరూ ముక్తకంఠంతో నినదించారు. తదుపరి హై స్కూల్ నుండి కొత్త బస్టాండ్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గ్రేడ్వన్సూపర్వైజర్లువసుం ధరమ్మ, విజయకు మారి, విశాలాక్షి, గ్రేడ్ టు సూపర్వైజర్ సురేఖ రాణి, హై స్కూల్ అధ్యాపక సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన మస్జీద్ ఉల్ ఉస్మాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం

## – డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాష ,మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు పట్టణం లోని బద్వేల్ రోడ్లో ఉన్నటువంటి ఉదయగిరి కాలనీ నందు వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి ఆధ్వర్యంలో నూతన మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాష ,మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిమైదుకూరు నియో జకవర్గవై.యస్.ఆర్.సీపీ సమన్వయకర్తశెట్టిపల్లె నాగిరెడ్డిరాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ పాల్గొనడం జరిగింది.వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి ఆధ్వర్యంలో వచ్చిన ముఖ్య అతిథులకు పూలమాల వేసి దుశాల్వాతో ఘనంగా సత్కరించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు, గురువులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసారు.



# ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టులో సత్తాచాటిన మిట్స్ విద్యార్థులు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** హర్యానా రాష్ట్రం ఫరీదాబాదులో జరిగిన 9వ ఇండియా ఇంటర్నే షనల్ సైన్స్ ఫెస్టివల్ లో మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)విద్యార్థులుఓరల్ ప్రెసెం టేషన్ పోటీలలో మొదటి బహుమతి కైవసం చేసుకుని ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు భారతదేశపు మెగా సైన్స్ ఫెయిర్ ఫరీదాబాద్లోని డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి చెందిన క్యాంపస్ ఆఫ్ ట్రాన్స్లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ (తష్టి) రీజనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ (ఆర్సీబీ)లో నిర్వహిం చారని,అక్కడ నిర్వహించిన ఈ పోటీలలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగములో మూడవ సంవత్సరము చదు వుతున్న ఎం.సందీప్, పి.యాసిన్ ఖాన్ త్రిశాంక్ లు అటానమస్ ఫ్లైయింగ్ కాప్టర్ ఫర్ పబ్లిక్ సేఫ్టీ అను అంశంపై ఇచ్చిన ప్రెసెంటేషన్ గాను విద్యార్థులకు మొదటి బహుమతి లభిం చినట్లు ఆయనఅన్నారు.జాతీయ అంతర్జాతీయ నిపుణుల సెమినార్లు, స్పీకర్లతో పరస్పరచర్యలు,ప్రదర్శ నలు, పోటీలు, వర్క్షాపులు, జ్ఞాన-భాగస్వామ్య కార్యకలాపాలు,సాంకేతిక ప్రదర్శనలు మొదలైనవివిధ కార్యకలా పాలు ఈ కార్యక్రమంలోజరిగినవని, ఇలాంటి కార్యక్రమంలో ప్రతిభ కనపరచి గెలు పొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, విభాగాధిపతి డాక్టర్ కుసుమ,మెంటార్ దుర్గా చరణ్, అధ్యా పకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన తట్టి వేణుగోపాల్ రెడ్డి

## – సాదరంగా ఆహ్వానించిన ఇంఛార్జి దొమ్మలపాటి రమేష్



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి మండలం, తట్టివారిపల్లికి చెందిన తట్టి వేణుగోపాల్ రెడ్డి తన అనుచరులతో కలిసి బుధవారం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ నేపథ్యంలో మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ క్రమశిక్షణ, విలువలు కలిగిన పార్టీ తెలుగుదేశం అన్నారు.పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు,ఆయన తనయుడు నారా లోకేష్ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తారన్నారు.తట్టి వేణుగోపాల్ రెడ్డి పార్టీలోకి రావడం శుభపరిణా మమని, త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు.అనంతరం తట్టి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.వారి అన్యా యాలను,అక్రమాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం విధానాలు నచ్చి పార్టీలో చేరాన న్నారు.త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో దొమ్మలపాటి రమేష్ నాయకత్వంలో పనిచేసి ఆయన విజయానికి కృషి చేస్తానన్నారు.వైకాపా నాయకుల ఆగడాలతో రాష్ట్ర ప్రజలు పూర్తి విసిగిపోయారన్నారు.మరో మూడు నెలల్లో ఆపార్టీ కనుమరుగవడం,టిడిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జోళపాలెం భవాని ప్రసాద్,బొమ్మిశెట్టి పురుషోత్తం, కాశి శ్రీరామ్ వాల్మీకి,పసుపులేటి శ్రీనివాసులు, వెంకటరమణ యాదవ్ మరియు పెద్దఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులగణన సర్వేలో నిమగ్నమైన సిబ్బంది



**చిట్వేలి మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కుల గణన సిబ్బంది వేగవంతంగా చేస్తున్నారు . ఆంధ్రప్రదేశ్లో వాలంటరీ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రతి 50 కుటుంబాలకు ప్రతినిధిగా ఆ కుటుంబంలో ఆధార్ కార్డు రేషన్ కార్డు ఇన్కమ్ అనేక రకాల పనులు వాలంటీర్లు చేస్తూ ఉండటం చాలా మంచి పరిణామమని ప్రజలు చర్చించుకుంటున్నారు . ప్రతిపక్షాలు పనిగట్టుకుని వాలంటీర్లను విమర్శించడం అలవాటుగా మారిపోయినది ప్రభుత్వం చే నియమించబడిన వారు ప్రభుత్వం చెప్పినట్లు చేస్తుంటారు తప్ప చాలీచాలని జీతాలతో 5000 రూపాయలకు నేడు వారు పని చేస్తున్నారు అది కేవలం వారికి గౌరవ వేతనం మాత్రమే నేడు గ్రామ పాలన వ్యవస్థలో సచివాలయం కీలకంగా మారినది. సచివాలయ ఉద్యోగస్తులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉన్నారు. వ్యవస్థలో ఎక్కడో ఒక దగ్గర లోపం ఉండడం సహజం ఆ లోపాన్ని మాత్రమే ఎత్తిచూపడం అవివేకం ఏది ఏమైనాప్పటికీ కులగనన సర్వేలోసచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు ఈ కార్యక్రమంలో చిట్వేలి వీఆర్వో నరసింహులు వీఆర్ఏ చంద్ర వాలంటీర్లు గాయత్రి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# రామాపురం గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ



**రామాపురం మేజర్న్యూస్:** మండల కేంద్రమైన రామాపురంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం మధ్యాహ్నం వైఎస్ఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా గ్రంథాలయం లోని వివిధ రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని అలాగే సభ్యత్వ రుసుములు పెంచాలని సూచించారు స్థానికంగా ఉన్న వారందరూ గ్రంథాలయాలకు వచ్చే విధంగా కృషి చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు

# బాలికల దినోత్సవ సందర్భంగా స్వీట్స్ పంచిన వైసీపీ నాయకులు

**రైల్వే కోడూరు మేజర్న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో సెకండ్ వార్డ్ ప్రాథమిక పాఠశాల లో వైసీపీ నాయకులు అయిన పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ఏపీటూరిజండైరెక్టర్ మండల నాగేంద్ర జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పిల్లలకు స్వీట్స్ను పంచి పెట్టారు.అనంతరం స్కూల్ నందు జగనన్న గోరుముద్ద భోజనమును పరిశీలించి రుచికరమైన వంటలు చేశారా లేదా రుచులు చూశారు.బాలికల దినోత్సవ సందర్భంగా పిల్లలందకి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భుజంగేశ్వర స్వామి ఆలయ చైర్మన్పోకలసుబ్బరాయుడు, ఎంపిటిసి యు పుష్పలత, రెండవ సచివాలయం 1కన్వీనర్ బి నాగరాజ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బాలికలు తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసు కోవాలని మదనపల్లె ఐసిడి ఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సుజాత వెల్లడించారు. బుధవారం పట్టణంలోని చంద్ర కాలనీలో గల బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ సుజాత మాట్లా డుతూ బాలికలు చక్కగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.మంచి పద్ధ తులు,పెద్దల పట్ల గౌరవం,సమాజంలో ఎలా నడుచుకోవాలో సూచించారు. అనం తరం పోలీస్ శాఖ తరపున రైటర్ రామ్మూర్తి బాలికల చట్టాలు, బాధ్యతలు గురించి వారి హక్కుల గురించి వివరించారు.చివరగా ఫోర్డ్ సంస్థ సభ్యులు రాధా బాలికలు బాగా చదువుకొని కుటుంబం,సమాజంలో గౌర వాన్ని పెంచుకోవాలన్నారు.వైస్ ప్రిన్సిపల్ శ్రీలత మాట్లాడుతూ బాలికా దినోత్సవం ఉద్దేశ్యం,లింగ వివక్షత,బాలికల రక్షణ, చదువుపైఅవగాహనకల్పించారు.ఈ పాఠశాల విద్యార్థినులు, ఐసిడిఎస్, పోర్డ్ సిబ్బంది పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు

## నల్లారి కిశోర్ రెడ్డిని కలిసిన తెలుగు యువత నాయకులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని బుధవారం మదనపల్లె పట్టణానికి చెందిన తెలుగు యువతనాయ కులు మర్యాదపూర్వకంగా కలిశారు.కాగా పీలేరులో ఈనెల27న తెలుగుదేశం పిలుస్తోందిరా..కదలిరా అనే నినాదంతో చంద్రబాబు సభ జరుగు తున్న విషయం తెలిసిందే.ఈక్రమంలో సభా ఏర్పాట్లలో భాగంగా నగరిపల్లెలోని కిశోర్ కుమార్‌రెడ్డి నివాసానికిచేరుకుని ఆయ నను కలిశారు. అలాగే సభా ఏర్పాట్లలో పాలు పంచు కున్నారు.ఇందులో భాగంగా కిషోర్ కుమార్ రెడ్డిని సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో హాజరై చంద్రబాబు సభను విజయ వంతం చేయాల ంటూ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు టిడిపి ఎన్నారై విభాగం నాయకులు లోకేష్ కొణిదెల ఆదేశాల మేరకు తాము చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు. దీనిపై ఆయన ప్రశంసిస్తూ ఇదే స్ఫూర్తితో పనిచేసి త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయ కులు పెరవలి నవీన్, నిరంజన్(నాని) ,వంశీ, రాట కొండ రాజేష్, మహేష్, శేషు,పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ముద్దనూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చింతకుంట గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు యస్ఐ మోహినుద్దీన్ తెలిపారు , వివరాల్లోకి వెళితే ఈ నెల 20 వ తేదీన తాడిపత్రికి చెందిన జీవన్ కుమార్,మొక్షేశ్వర రెడ్డిఅను ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనం లో కడప నుండి తిరుగుప్రయాణంలో చింతకుంట గ్రామం వద్ద అధిక స్పీడ్ నడుపుతూ, ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రక్కన బ్రిడ్జి కొరకు తీసిన గుంతలో పడిపోయి, ఇద్దరకీ తలలకు బలమైన గాయాలు కాగా చికిత్స కొరకు ప్రొద్దుటూరులో సురక్ష ఆసుపత్రికి తీసుకొని వెళ్లి, మెరుగైన చికిత్స కొరకు కర్నూలు జనరల్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చికిత్స చేయిస్తూ ఉండగా, ప్రమాదములో గాయాల వలన కోలుకోనలేక ఈ రోజు తెల్లవారుజామున జీవన్ కుమార్ మృతి చెందినట్లు తెలిపారు , కేసు నమోదు చేశామని యస్ఐ మోహినుద్దీన్ తెలిపారు.

### సూర్య
### పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## కబడ్డీ విజేతకు రూ 10వేల బహుమతి

### అభినందించిన అజయ్ రెడ్డి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లె ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో భాగంగా నియోజక వర్గ స్థాయిలో విజయం సాధించిన సుండుపల్లె ఒకటవ సచివాలయం టీం సభ్యులను వైకాపా నాయకులు యర్రపురెడ్డి అజయ్ కుమార్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా కబడ్డీ టీం సభ్యులను ప్రోత్సహించడం లో భాగంగా పది వేల రూపాయలు నగదు బహుమతిఅందజేశారు.దీంతో పాటు జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీల్లో విజయం సాదించుకు రావాలని సూచిస్తూ అక్కడవిజయంసాదిస్తేతిరిగి15వేల రూపాయలు అందజే స్తానని అజయ్ కుమార్ రెడ్డి టీం సభ్యులకు సూచించారు.

## సర్పంచ్ యనమల సుధాకర్‌కు ఘన సన్మానం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం కార్యవర్గ సమావేశం ఈనెల 23 24 తేదీలలో విజయవాడ పట్టణమునందు జాతీయ అధ్యక్షులు వైబివి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్యనిర్వాహ కార్యదర్శి యనమల సుధాకర్ పాల్గొనడం జరిగింది.. ఈ సమావేశంలో ఈనెల 30వ తేదీ నుండి చేపట్టబోయే కార్యక్రమాల గురించి తీర్మానించడం జరిగింది. ఈ నెల 3వ తేదీ మంగళగిరిలో రాష్ట్ర సర్పంచులు సదస్సు ఘనంగా నిర్వహించి విజయవంతం చేసిన ప్రక్రియ లో భాగంగా విజయవంత చేసేందుకు కృషి చేసిన కార్య నిర్వహ కార్యదర్శి యనమల సుధాకర్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డిని రాజేంద్ర ప్రసాద్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ ముత్యాలరావు, మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## అందరినీ కలుపుకొని పోవడమే తన నైజం

### - వైకాపా నియోజకవర్గ ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పార్టీలో అందరినీ కలుపుకొని పోవడమే తన నైజమని మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో బుధవారం ఆయన కొత్తఇండ్లు గ్రామ పంచాయతీసర్పంచ్ ఆసియ బేగం,ఆమె కుమారుడు, యువ నాయకులు ఇర్ఫాన్,మాజీ జడ్పీటీసీ భాస్కర్, మాజీ కో -ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఎంపీటీసీలు రెడ్డమ్మ రవి,ఎంపీటీసీ అమీరున్నీసా మరియు వార్డ్ మదనపల్లెనియోజకవర్గసభ్యులని మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనర ంజకమైన పాలన అందిస్తున్నారని కొని యాడారు. నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డిలు తనకు నియోజకవర్గ బాధ్యతలుఅప్పగించారన్నారు.కావునమీఅందరి సహ కారం కావాలని ఆయన కోరా రు.అనంతరం యువ నాయకులు ఇర్ఫాన్ మాట్లా డుతూ ప్రజా సమస్యలపై చక్కని అవగాహన కలిగిన నాయకుడు నిస్సార్ అహ్మద్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ఆయన వెంట తామంత నడుస్తామ నిస్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్ కుమార్,వైస్ చైర్మన్‌జింక వెంకటా చలపతి,కౌన్సిలర్ ఫర్జానా రఫీ తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ పురుషుల జట్టులో కురబలకోట విజేత

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లెలో జరుగుతున్న నియోజకవర్గ ఆడుదాంఆంధ్ర వాలీబాల్ పురుషుల విభాగం విజేతగా కురబలకోట మండల జట్టు నిలవగా బాలికల విభాగంలో ములకలచెరువు మండల జట్టు విజేతగా నిలిచినట్లు ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈఓ త్యాగరాజులు తెలిపారు. పురుషుల వాలీబాల్ విభాగంలో ద్వితీయ స్థానం బి కొత్తకోట, తృతీయ స్థానం పెద్దమండెం మండలం, బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో తంబళ్లపల్లె జట్టు నిలిచింది. బుధవారం వాలీబాల్ పోటీలు ముగిసాయని మిగతా కోకో, టెన్నిస్, క్రికెట్ పోటీలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా విజేతలను అధికార యంత్రాంగం ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్,ఏపీవోఅంజన్నప్ప,సీనియర్‌అసిస్టెంట్‌బాలకృష్ణ నాయక్, వివేకానంద, రహీం, నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



వాలీబాల్ విజేత కురబలకోట జట్టు

# పర్యాటక రంగ వైభవం- జాతీయ పర్యాటక దినోత్సవం



ఆధునిక కాలంలో దినదినా భివృద్ధి చెందుతూ లక్షలాది మందికి ఉద్యోగ ,ఉపాధ్యాయ అవకాశాలను కల్పిస్తూ కోట్లాదిమందిని కుల,మత, ప్రాంతీయ భాషా భేదం లేకుండా అలరిస్తున్న పరిశ్రమ పర్యాటక రంగం అనడంలో సందేహం లేదు. ప్రాచీన చారిత్రాత్మక ,సహజ పర్యాటక రంగంలతో పాటు నూతన వరవడులైన పర్యావరణ పర్యాటకం ,ఆహార పర్యాటకం క్రీడా పర్యాటక రంగాల వరకు అన్ని వర్గాల ప్రజలకు ఆహ్లోదాన్ని ,ఆనందాన్ని, విజ్ఞానాన్ని అందించి అనేక దేశాల ఆర్థిక అభివృద్ధికి సైతం ఈ రంగం ఉపయోగపడుతూ ఉంది.జనవరి 25న మన దేశం జరుపుకుంటున్న జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా మనము మన దేశంలో జరుగుతున్న పర్యాటక రంగ వైభవాన్ని మననం చేసుకోవలసిన అవసరం ఉంది.పర్యాటక పర్యాటక రంగంలో ఒక ఆర్తిక వనరుగా ,సంస్కృతి పరిరక్షణ కేంద్రంగా, సామాజిక సంపదగా మార్చ డానికి మనం జాతీయ పర్యాటక దినోత్సవంను నిర్వహించడం జరుగుతుంది. దేశంలో పేరుగాంచిన చారిత్రక కట్టడాలు ,సహజ పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక ఆలయాలు , మతపరంగా ప్రజలను సమైక్యపరిచే జ్యోతిర్లింగాలు, ప్రధాన మసీదులు, ప్రధాన చర్చిలు,ప్రార్ధన మందిరాలు స్వదేశీములోనే కాక విదేశీయులను సైతం ఆకర్షిస్తున్నాయి. ఇలాంటి వాటికి పర్యాటక కేంద్రాలుగా మార్చినట్లయితే ప్రజల వినోదం, విరామంతో పాటు దేశానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. మనదేశం కంటే తక్కువ పర్యాటక వనరులు ఉన్న అనేక దేశాలు ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా అనేక చట్టాలను, సౌకర్యములను కల్పించి ప్రభుత్వ ఆదాయమును పెంచుకుంటున్నాయి. ఇంకా చెప్పాలంటే పదుల సంఖ్యలో అనేక దేశాలు పర్యాటకరంగ ఆదాయంపైనే ఆధార పడ్డాయి. వసుదైక కుటుంబం ,అతిథి దేవోభవ లాంటి సంప్రదాయాలకు కట్టుబడి ఉన్న భారతదేశం పర్యాటక రంగం చాలా అనువైన ప్రదేశం. వాటికి తోడు దేశంలోని ప్రజలు నడవడిక,సాంప్రదాయాలు కూడా విదేశీయులను ఆహ్వానించడానికి బాగా ఉపకరిస్తాయి. 19వ శతాబ్దంలోనే ఐరోపా దేశాలు పర్యాటకమును ప్రధాన ఆదాయం వనరుగా మార్చుకున్నారు. జర్మనీ, ఇటలీలో జరిగిన సంప్రదాయ పర్యటన చరిత్రలో "గ్రాండ్ టూర్ :అని పిలవబడి నాటి నుంచి ప్రముఖులకు మాత్రమే పరిమితమైంది. కానీ పారిశ్రామిక విప్లవం, ఇంగ్లాండ్ లో సంభవించి అధునాతన పరిజ్ఞానం ,వసతులు అందుబాటులోకి రావడంతో పర్యాటకం విస్తరించడం జరిగింది. అయితే ప్రపంచ పర్యాటకపితామహుడిగా పేరొందిన "థామస్ కుక్" చొరవతో సామాన్య ప్రజానీకం కూడా పర్యాటకం పట్ల మొగ్గు చూపడానికి కారణమయింది. మొదటిసారిగా 1855లో ఈయన విదేశీ ప్రయాణం నిర్వహించడం జరిగింది. బ్రిటిష్ వారు భారతదేశాన్ని ఆక్రమించడం తదనంతరం వారికి దొరికిన విరామ సమయంలో మన దేశంలో పర్యాటక రంగం ప్రారంభం కావ డానికి కారణమైంది. ఇలాంటి సందర్భంలో భారత పర్యాటక రంగ పితామహుడిగా పేరుందిన "రాయ్ బహదూర్ మోహన్ సింగ్ ఒబెరాయ్" పర్యాటకంపై దృష్టి మరల్చడంతో పర్యాటక రంగం ఊపందుకుంది. ప్రపంచంలో పేరు మోసిన హొటల్ సంఘంతో ఒప్పందం చేసుకొని భారతదేశంలో పర్యతకమునకు ఆహ్వానం పలికాడు. మొట్టమొదటిసారిగా 1965 లోని న్యూఢిల్లీలో "ఒబేరియా ఇంటర్ కాంటినెంటల్ "ను స్థాపించి విదేశీయులకు వారి అభిరుచులకు అనుగుణంగా ఆశ్రయం కల్పించెను .1973లో ముంబై నందు 35 అంతస్తుల "ఒబెరాయ్ షరిటన్ "స్థాపించి ప్రపంచ హొటల్ రంగం సరసన నిలిపాడు. ఇంకను 1966లో "ఒబెరాయ్ స్కూల్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ "ను స్థాపించి దానికి అంతర్జాతీయ హొటల్ సంస్థ ,ప్యారిస్ వారి అనుమతి సంపాదిం చాడు.అంతేకాక మొదటిసారిగా మహిళలు హొటల్ రంగంలో పనిచేయడానికి అవకాశం కల్పించాడు .అంతేకాకుండా పర్యాటక రంగము అభివృద్ధి కావడానికి చారిత్రాత్మక కట్టడాలను పురాతనమైన హొటల్లుగా మార్చాలని తలంచి నాడు సైతం ఒబెరాయ్ కావడం గమనార్హం.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగంపై దృష్టి పెట్టడం ప్రారంభించి 1958 మార్చి 1న ప్రత్యేక పర్యాటక శాఖను ఏర్పాటు చేసి రవాణా మరియు కమ్యూనికేషన్ మంత్రి ఆధీనం లో ఉంచింది. మరియు 1966లో "ఇండియా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ "(ఐటీడీసీ)ను స్థాపించి దానికి ప్రత్యేక మంత్రిని కూడా నియమించారు. వివిధ ప్రాంతాలలో పర్యాటకులకు తగిన బస సౌకర్యాలు ,రవాణా సౌకర్యాలను కల్పించడం, సభలు సమావేశాల ద్వారా పర్యాటకులను ఆకర్షించడం, వివిధ సంస్కృతులను, జాతరలను నిర్వహించడం ద్వారా పర్యాటక రంగాన్ని విస్తరించడం దీని ముఖ్య ఉద్దేశం. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటకమును విస్తరించడానికి పలు పథకాలను అమలు పరుస్తున్నాయి. అలాంటి వాటిలో ముఖ్యమైనవి ఇన్క్రెడిబుల్ ఇండియా ,స్వదేశీ దర్శన్ పథకము, ప్రసాద్ మొదలగునవి మన ముఖ్యంగా ఉదాహరించవచ్చు.స్వదేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలను బహుళ ప్రచారం చేయడం ద్వారా వాటి ప్రాసస్తాన్ని ,ప్రాముఖ్యతను, చారిత్రక విశిష్టతను ప్రజలకు తెలియజేసి వీలైనంత ఎక్కువ మంది స్వదేశీ మరియు విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే దీని ప్రధాన లక్ష్యం .మూడు కోట్ల మందిని ఆకర్షించే కుంభమేళ ,ప్రపంచం లోనే అత్యధిక యాత్రికులను రప్పిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం, ప్రపంచంలోనే అత్యధికంగా అనగా 45 వేల విద్యార్థులతో వికసించే మాంటిస్సోరి విద్యాలయం, విశ్వంలో ఎక్కడా లేని విధంగా మూడు లక్షల మసీదులతో మైమరిపించే భరతభూమి, అత్యధిక శాఖాహారులున్న అపూర్వ భారతదేశం తదితర విశిష్ట లక్షణాలలో భారతదేశం పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉంది. మనవజాతికి మాతృమూర్తి అయిన భారతదేశం,( సారే జహాసే అచ్చా హిందుస్థాన్ హమారా) అంటూ సవినయంతో నినదిస్తూనే శాస్త్ర సాంకేతిక రంగాలలో ప్రపంచ దేశాల్లో ఆగ్రగామిగా నిలిచింది. నంబ రు సిస్టమ్ నకు ప్రాణాధారమైన "జీరో,"ను కనిపెట్టిన ఆర్యభట్ట, పైథాగరస్ ,బీజగణితం, అల్ జీబ్రా ,త్రికోణమితి లను విశదీకరించడం ద్వారా గణిత విజ్ఞానాన్ని ప్రజలకు అందించడం ,బుద్ధయన్ జూ(22/7౩3.14) ను ప్రసాదించి దేశ ప్రతిష్టలను అగ్రభాగాన్ని నిలిపి ప్రపంచ మేధా పర్యాటకులందరూ దేశాన్ని సందర్శించేందుకు దారివేశాడు. భారత దేశాన్ని ప్రపంచ పర్యాటక ప్రాంతంలో ముందంజలో నిలుపుటకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మరో పథకం స్వదేశీ దర్శన్. 2017లో ప్రారంభించబడిన ఈ పథకం ముఖ్య లక్ష్యం ముఖ్య పర్యాటక కేంద్రాలను వివిధసర్క్యూట్‌గా విభజించి ప్రత్యేక ప్యాకేజీల ద్వారా వాటిని అభివృద్ధిపరిచి దేశంలో పర్యాటక రంగం సామర్థ్యం ప్రోత్సహించడం మరియు ఉపయోగించడం. స్వదేశీ దర్శన్ పథకంలో చేర్చిన 15 సర్క్యూట్ లు వరుసగా బౌద్ధ వృత్తం ,తీరవృత్తం ,ఎడారి వృత్తం , ఎకో వృత్తం .హెరిటేజ్ వ్రతం ,హిమాలయ ,కృష్ణ, ఈశాన్య వృత్తం, రామాయణం, రూరల్ వృత్తం, ఆధ్యాత్మిక వృత్తం , సూఫీ వృత్తం .తీర్థంకర, గిరిజన మరియు వన్యపాణి వృత్తాలు దేశీయ అంతర్జాతీయ పర్యాటకుల యొక్క విభిన్న రుచులకు ఆకర్షణీయమైన అనుభవాలను అందించడం అనే సమీకృత విధానం ద్వారా మాత్రమే దీనిని పెంపొందించవచ్చు. ప్రభుత్వ చేపట్టిన ఈ పథకం స్వచ్ఛభారత్ అభియాన్ , స్కిల్ ఇండియా , మేక్ ఇన్ ఇండియా మొదలగు వాటితో దీనిని సమన్వయం చేయడం కూడా దీని మరో ఉద్దేశం. ఉపాధి కల్పనకు ,ఆర్థిక వృద్ధికి చోదక శక్తిగా సినర్జీని నిర్మించడానికి ప్రధాన ఇంజన్ గా దీనిని భావించడం మరో ఆలోచన.పర్యాటక ప్రాంతాలు ముఖ్యంగా తీర్థయాత్ర స్థలాలను అభివృద్ధి పరచడం ద్వారా పర్యాటక రంగాన్ని పెంపొందించుటకు చేపట్టిన పథకం ప్రసాద్.దీని పూర్తి పేరు తీర్థయాత్ర పునర్జీ వనం ఆధ్యాత్మిక వృద్ధి . అనగా మతపరమైన ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలను పర్యాటకు లకు ఆకర్షించే విధంగా తీర్చిదిద్దడం. ఈ పథకంలో ఎంపిక చేయబడిన దేవాలయాల పూర్తి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి నిధులను కేటాయిస్తుంది. అయితే నిరంతర నిర్వహణ ఖర్చులకు పిపిపి )సిఎస్ఆర్ల, నుంచినిధులు సమకూర్చుకోవాలి. తీర్థయాత్ర స్థలాలను అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి కల్పన, ఆర్థిక అభివృద్ధి సాధించడం ద్వారా స్థానిక కళలు ,సంస్కృతి , హస్తకళలు, ప్రాంతీయ వంటకాలను ప్రోత్సహించి వాటి ఆకర్షణకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధిచేయడం యం దీని అంతిమ లక్ష్యం. ప్రసాద్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్నవరం ,అమరావతి, సింహాచలం శ్రీశైలం పుణ్యక్షేత్రాలను ఎంపిక చేయడం జరిగింది. అమరావతికి ఇప్పటి వరకు 27.77 కోట్లు, శ్రీశైలం కు 37.8 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో దాదాపు 8 శాతం ఆదాయాన్ని ఉద్యోగ ఉపాధి రంగంలో దాదాపు 8% కలిగి ఉన్న పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందాలంటే మరింత కృషి చేయక తప్పదు. పర్యాటక అభివృద్ధి కి స్వర్గ దామమయిన భారత దేశాన్ని కొంత దృష్టి సారించినట్టయితే ప్రపంచ పర్యాటక రంగం పటములోప్రత్యేకస్థానంసంపాదించ వచ్చును.

**– బాలగొండ గంగాధర్ చరిత్ర అధ్యాపకులు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,వేంపల్లె**

## వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మేడ

**నందలూరు (మేజర్ న్యూస్) :** మండలంలోని పాటూరు గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి సీనియర్ నాయకుడు గాల సుధాకర్ రెడ్డి కి ఇటీవల కాళికి ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి లు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాటూరు సర్పంచ్ ప్రతినిధి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఖాదర్ బాషా, అన్నమయ్య జిల్లా వర్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్ ,శ్రీను,రాజశేఖర్ రెడ్డి , విజయుడు, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, హిమగిరి యాదవ్, ఆరుముగం విశ్వనాథ్, ఇలియాస్, కుందా నెల్లూర్ వెంకటేశ్వర్ రెడ్డి ,మందరం గంగిరెడ్డి , శివరామరాజు,తదితరులు పాల్గొన్నారు.



గాలా సుధాకర్ రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మేడ

## పుష్పగిరిలో నేడు గిరి ప్రదక్షణ..

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ప్రతి పౌర్ణమికి పుష్పగిరిలో కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఉంటుందని శ్రీ పుష్పగిరి తీర్థక్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి భారవి తెలిపారు, నేడు 25న గురువారం పుష్య పూర్ణిమను పురస్కరించుకుని. గిరి ప్రదక్షిణ కు ముందుగానే ఏర్పాట్లు చేశామన్నారు, దాతల సహకారంతో అల్పాహారం, నీళ్లు 11 కిలోమీటర్ల దారి పొడుగునా ఏర్పాటు చేస్తామన్నారు. ఉదయం 5:30 నుంచి గిరిప్రదక్షిణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. భక్తులు ఈ యొక్క బృహతరమైన కార్యక్రమంలో పాల్గొని ఆ చెన్నకేశవ స్వామి, వైద్యనాథేశ్వర స్వామి ఆశీస్సులు పొందగలరని విజ్ఞప్తి చేశారు. భక్తులు తమ వెంట రెండు జతల సాక్సులను ఒక వాటర్ బాటిల్ ను స్వచ్ఛందంగా తెచ్చుకోవాలని కోరారు..



## బైరెడ్డి జయమ్మ మృతికి రెడ్యం సోదరుల సంతాపం

**మా కుంటుబానికి అత్యంత ఆప్తులైన జయమ్మ మరణం బాధాకరం-రెడ్యం సోదరులు**

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోనిఖాజీపేట మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన తెదేపా నేత బైరెడ్డి భాస్కర్ రెడ్డి, బైరెడ్డి నారాయణరెడ్డి తల్లి శ్రీమతి బైరెడ్డి జయమ్మ (76) మరణించడం అత్యంత బాధాకరమని బైరెడ్డి కుటుంబం ఎన్నో ఏళ్లుగా మా కుటుంబానికి అత్యంత ఆప్తులని తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎ. పి.యస్. ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ,తెదేపా సీనియర్ నేత ,కె.సి.కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ రెడ్యం రామకృష్ణారెడ్డి లు తెలిపారు. కొత్తపేటలోని వారి స్వగృహంలో బుధవారం రెడ్యం జయమ్మ మృత దేహంపై పూల మాల వేసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్త పరిచారు



వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు పుల్లల చెరువుభాస్కర్ రెడ్డి,పాలకొలను ఈశ్వర్ రెడ్డి,మేడా సుబ్బారాయుడు,శ్రీమతిపంగా ఆదినారా యణమ్మ తదితరులు బైరెడ్డి జయమ్మ కుటుంబ సభ్యులు, తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.





# బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్న వైకాపా ప్రభుత్వం

– అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మనిగే భాస్కర్ నాయుడు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బీసీల అభ్యున్నతి ,శ్రేయస్సు కోసం వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మనిగే భాస్కర్ నాయుడు పేర్కొన్నారు.మదనపల్లె మండలం సవరంవాండ్లపల్లెకు చెందిన జన్నే శేషాచలపతినాయుడిని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడిగా నియ మిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడుభాస్కర్ నాయుడు ఆధ్వర్యం లో బీసీ సంఘం నాయకులు సంబ రాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా భాస్కర్ నాయుడు మాట్లాడుతూ వెనుకబడిన పాలఏకరి కులానికి చెందిన జన్నే శేషాచలపతినాయుడికి రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడి పదవి అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు.బీసీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఇందులోభాగంగానే చట్టసభల్లో రిజర్వేషన్లు,సీట్లు నామినేటెడ్ పదవులు కేటాయించినట్లు చెప్పారు.కాగా ఐక్యతతోనే బీసీల సంక్షేమం,అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ దిశగా అడుగులు వేస్తే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని భాస్కర్ నాయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీసంఘం నాయకులు ఆంజనేయులు నాయుడు, మల్లికార్జున నాయుడు, ఇస్మాయిల్, రామకృష్ణనా యుడు,గోపాల్ నాయుడు, రాజన్న, కృష్ణ, గోపాల్, శ్రీరాములు నాయుడు,ప్రభాకర్ నాయుడు, మస్తాన్,చంద్రశేఖర్ నాయుడు, మంజునాథ, మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాపు గారి చెన్నారెడ్డిని పరామర్శించిన రెడ్డం సోదరులు

త్వరితగతిన కోలుకోవాలని రెడ్డం సోదరుల ఆకాంక్ష



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోనికాజీపేట మండలం మిడుతూరు పంచాయతీ అచ్చెన్న పల్లెకు చెందిన చిన్న పాపు గారి చెన్నారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహానికి వచ్చారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, ఏపీ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్డం వెంకట సుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత రెడ్డం చంద్రశేఖర్ రెడ్డి లు బుధవారం సాయంత్రం పరామర్శించారు.అనంతరం ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకునిత్వరిత గతిన కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ఏపీ బీసీ కమిషన్ సభ్యులుగా జన్నే శేషాచలపతి నాయుడు

– సీఎం జగన్,మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీలకు ప్రత్యేక ధన్యవాదాలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులుగా మదనపల్లి నియోజకవర్గానికి చెందిన జన్నే శేషాచలపతి నాయుడు నియమితుల య్యారు.ఈ మేరకు రాష్ట్ర బీసీ కమిషన్ నుండి జన్నే శేషాచలపతి నాయుడు ఉత్తర్వులు అందుకు న్నారు.మదనపల్లి నియోజకవర్గంలో ఎంతో బలమైనపాలఏకరిసంఘానికి ప్రముఖ నాయ కుడుగా ఈయన కొనసాగుతున్నారు. శేషాచలపతి నాయుడుసతీమణి జన్నే కిరణ్మయి రాష్ట్ర పాలఏకరి సంఘం డైరెక్టరుగా మూడేళ్లగా కొనసాగుతు న్నారు.మదనపల్లి నియోజకవర్గంలో సామాన్య రైతు కుటుంబానికి చెందిన తనకు ఎంతో కీలక మైన పదవి ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా శేష చలపతి నాయుడు తెలిపారు. మరి ముఖ్యంగా ఎంతో వెనుకబడి వున్న పాల ఏకరి కులానికి చెందిన తనకు మంచి గుర్తింపు ఉన్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులుగా నియమిం చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,పాలఏకరి కార్పొరేషన్ మాజీ చైర్మన్,పులిచెర్ల జడ్పీటిసి మురళీధర్,పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజాలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనకు రాష్ట్రస్థాయి పదవి ఇచ్చినందుకు వీరికి ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.జన్నే శేష చలపతి నాయుడు కు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులుగా పదవి వచ్చినం దుకు పలు బీసీ సం ఘాల నాయకులు,పాలఏకరి సంఘంనాయకులుహర్షం తెలిపారు.మంచి విద్యా వంతునికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనివ్వడం సంతోషంగా భావిస్తున్నామన్నారు.

# 15 రోజులలో స్పందన



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద గల రహదారి గుంతల మయముతో వాహ నాలు బాటసారులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని కౌన్సిలర్ మహమ్మద్ అలీ ఎన్నిసార్లు చెప్పినను స్పందించకపోవడంతో గత నెల జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఇచ్చిన అర్జీకి స్పందనగా ఏఈ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు రహదారి మరమ్మతులు చేశారు. పూర్తిస్థాయిలో దగ్గరుండి 20 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ అలీపనులను పరిశీలించి తగు జాగ్రత్తలు చేశారు.

# స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం : పౌర్ణమి ఆహ్వానము





**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం ఈ.కొత్త పల్లి గ్రామ పంచాయతీ మోట్నూతల పల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం నందు మన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి ,ఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి భక్తుల సహకారంతో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పము లో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2023 డిసెంబరు నెల వరకు అనగా 20 నెల పాటు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసు కొని 25-01-2024 గురువారం శివ భక్తుల ప్రోత్సాహంతో 21వ నెల పౌర్ణమి పూజలు సాయంత్రం 5 గం.నుంచి గణపతి పూజ,ఏకవార పంచామృతరుద్రాభిషేకము పూజ కార్యక్రమములు జరుగును. ప్రతిఒక్కరు ఈ పూజ కార్యక్రమములో పాల్గొని స్వామివారి ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా వుండాలని కోరు చున్నాము.రాత్రి 7గంటల నుంచి అన్నదానకార్యక్రమం కలదు.అందరూ ఆహ్వానితులే ఆలయ నిర్వాహకులు తెలిపారు. వివరాలకు. 8309041460కు సంప్ర దించగలరు

# 50వ సారి రక్తదానం చేసిన సంఘసేవకుడు డా.సయ్యద్ అహ్మద్...

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** బుధవారం నాడు సుండుపల్లి మండల కేంద్రం కేఎం స్ట్రీట్ నందు సంఘసేవకులు డా.సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం లో తను 50 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 40 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకుడు డా. సయ్యద్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమం గురించి తను మాట్లాడుతూ రక్త కొరత లేని సమాజం నిర్మించేంతవరకు అహర్నిశలు రక్తదానం కొరకై కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి, జిన్నా సేవా సంస్థ అధ్యక్షులు షరీఫ్, మైనారిటీ నాయకులు రహీం భాషా, జే సి ఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, కో ఆప్షన్ మెంబెర్ కలీం బాషా, సయ్యద్ అబూబకర్ టీచర్, రాయవరం రఫీ, జనసేన నాయకురాలు రెడ్డి రాణి, రమేష్ కత్తి, ప్రసాద్ రాయని, ముజీబురహ్మాన్, మజహర్, మన్సూర్, ఆరిఫ్, విక్టర్, భూపతి, సయ్యద్ మస్తాన్, సాంబ, రియాజ్, బండి ఈశ్వర్, యూసుఫ్,నాసిర్, మదన్, సురేష్, అర్షద్, ఉమర్, ఖలీలుల్లాహ్, జబీల్, అశ్వాక్, దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రెడ్డెప్ప, ప్రసాద్, వెంకటేష్, సులోచన, వెంకట్ తదితరులు పాల్గొన్నారు



# సమస్యలు పరిష్కరించమంటే పోలీస్ నిర్బంధాలు తగదు

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా




**చెన్నూరు మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించమంటే పోలీస్ నిర్బంధాలు ప్రయోగించి ఆపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు.బుధవారం ఆయన పని చేసే శివాలపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్దకు చెన్నూరు పోలీసులు వెళ్లి విజయవాడలో జరిగే ధర్నాకు వెళ్ళద్దని ముందస్తు నోటీసు ఇచ్చినట్లు తెలిపారు.కార్పొరేషన్ మున్సిపల్ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులను విద్యాశాఖలో కలిపిన ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారంలోనూ విద్యారంగ సమస్యల పరిష్కారంలోను తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తు ఉందన్నారు. గతంలో అనేక పోరాటాలు చేసిన సమస్యలు పరిష్కరిస్తామన్న అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం చేసినందుకు నిరసనగా ఈనెల 25న విజయవాడలో ధర్నా నిర్వహించడానికి పిలుపునిచ్చామన్నారు.అయితే ధర్నాలను చేసుకొనే నిరసన తెలిపే అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వము పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మున్సిపల్ కార్పొరే షన్ ఉపాధ్యాయులకు బదిలీలు లేక పదోన్నతులు చేపట్టకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు.గతంలో అధికారులు పరిష్కరిస్తా మని మాట ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపో వడానికికూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలుపుకునే హక్కు లేకుండా ప్రభుత్వాలు కాలరాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకొత్త పాఠశాలలు అనేక కాలనీలలో ప్రారంభించాల్సిన అవసరం ఉంది.ఎందుకంటే జనాభా విపరీతంగా మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పెరు గుతున్న కారణంగా నూతన పాఠశాలను ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఆ చర్యలు తీసుకుపోవటం అన్యాయం అన్నారు.అందుకోసం ఈ నెల 25న విజయవాడలో తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిట్స్ కళాశాలలో నేత్ర పరీక్ష శిబిరం

**– అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నేత్ర పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో మొత్తం 189 మందికి స్క్రీనింగ్ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం అయన మాట్లాడుతూ విద్యార్థి యువత దృష్టి సమస్యలు ఉంటే వారి భవిష్యత్తుకు,విద్యాభ్యాసానికి అవరోధం కలుగుతుందనే సదుద్దేశ్యంతో నేత్ర పరీక్ష శిబిరం ఏర్పాటు చేసి స్క్రీనింగ్ చేయడం ద్వారా సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు.ఇందులో సమస్యలు వున్న వారికి లయన్స్ క్లబ్ అఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రి నందు పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని అవసరమైతే క్యాటరాక్ట్ సర్జరీ చేయడం,వైద్యులు సూచనలు మేరకుకంటిఅద్దాలు మందులు అందజేయడం జరుగు తుందని స్పష్టం చేశారు. కాగా మిట్స్ కళాశాలలో స్క్రీనింగ్ చేసిన వారికి కంటి అద్దాలు అందజేయడం జరిగిందని పేర్కొ న్నారు. లయన్స్ క్లబ్ ప్రధాన ఉద్దేశ్యం దృష్టి లోపాలతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి అండంగా నిలబడి ఆదుకోవడమేన న్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు లోను మరిన్ని క్యాంపులు ఏర్పాటు చేస్తూ ప్రజలకు తమ సేవలు కొనసాగిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి,నాదెళ్ల ద్వారక నాథ్,తులసిరామ్ నాయుడు,లయన్స్కంటి ఆసుపత్రి వైద్యులు నివేదిత మిట్స్ కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడంపల్లె ఓం శాంతి భవన్ వార్షికోత్సవం సందర్భంగా నేటి నుంచి కార్యక్రమాలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మోడంపల్లె ఓం శాంతి భవన్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నేటి నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బికె పావని తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని మోక్షగుండం వీధిలోని ఓం శాంతి భవన్ ప్రారంభమై 40 సంవత్సరములు, మోడంపల్లె ఓం శాంతి భవన్ ఏర్పాటై సంవత్సరం పూర్తయిన సందర్భంగా నేటి నుంచి 28వ తేదీ వరకు మోడంపల్లె కెఎంహెచ్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతాయని వివరించారు. 25వ తేదీ పుర ప్రముఖులచే ప్రారంభోత్సవ కార్యక్రమం, ఓం శాంతి సేవా కార్యక్రమాల వివరణ, 26న సాయంత్రం శాంతి యాత్ర 108 కలశాలు, ఓం శాంతి జెండా లతో ప్రదర్శన, 27న రూబీ జూబ్లీ ఉత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, 28న ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీలు నిర్మల, గీతా, వెంకట సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో మహిళలకే అధిక ప్రాధాన్యత

**– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక వైఎంఆర్ కాలనీ ఆంజనేయ స్వామి గుడి వద్ద 3,4,5,6 వార్డులకు సంబంధించి ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని అక్కడే ఏర్పాటుచేసిన మెప్మా బజార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మానిఫెస్టో హామీలను పూర్తిగా అమలు చేసిన ఘనత వైసీపీ దే అని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మానిఫెస్టో లో ఇచ్చిన హామీలు 95 శాతం అమలు చేశామన్నారు. ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం అందించామన్నారు. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి వ్యత్యాసం గమనించాలని తెలిపారు. ప్రస్తుతం వైఎస్ఆర్ ఆసరా తో డ్వాక్రా మహిళలకు 4వ విడత నిధులు విడుదల చేసి, వారికి ఆసరాగా నిలిచామన్నారు. రానున్న ఎన్నికలలో తమ ప్రభుత్వం ద్వారా సంక్షేమం, అభివృద్ధి జరిగి వుంటేనే తమను తిరిగి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మూడో వార్డ్ ఇంచార్జ కృష్ణార్జున రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ జయంతి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటిసునంద,మున్సిపల్‌కమిషనర్‌వెంకట రమణయ్య, మెప్మా పీడీ కెజీయా, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాల్లు,నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రేపు సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు

**ప్రొద్దుటూరు,అర్బన్ మేజర్‌న్యూస్ :** రేపు ప్రొద్దుటూరులో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తున్నామని సైనిక సంక్షేమ సంఘం ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2018 నుండి ప్రొద్దుటూరు డివిజన్ లో మాజీ సైనికుల అసోసియేషన్ ఏర్పడినప్పటి నుండి గణతంత్ర దినోత్సవం జరుపుతున్న విధంగానే ఈ సంవత్సరం నిర్వహిస్తున్నామని, కావున ప్రతి మాజీ సైనికుడు వీరనారిమణులు సైనికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# నిర్బంధాన్ని ఎదిరించి కోర్కెలు సాధించుకున్న అంగన్‌వాడీలకు అభినందనలు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు నిర్బంధాన్ని ఎదిరించి కోర్కెలు సాధించుకున్న సందర్భంగా బుధవారం లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విజయోత్సవ సభ నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు కేక్ కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి బృందం సంఘాలతో చర్చించి జీతాల పెంపు పై అంగీకరించడంతోపాటు మిగతా అంశాలను వెంటనే అమలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీలు 42 రోజులు పాటు జిల్లాలో జరిగిన అంగన్వాడీల పోరాటం పత్రికల ద్వారా ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలంటూ వివిధ నిరసన రూపాలలో 42 రోజులుగా సమ్మె చేసిన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక విధాలుగా అంగన్‌వాడీలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారన్నారు. లబ్దిదారులు,ప్రజలు ప్రభుత్వ చర్యలను నిరసించి ఉద్యోగులకు అండగా ఎస్మాను సైతం ధిక్కరించి నిలబడ్డారన్నారు.కలెక్టర్లు నోటీసులిచ్చినా అంగన్‌వాడీలు బెదరలేదని,తిరిగి సమాధానమిచ్చారన్నారు.ఉద్యోగాలు పీకివేస్తామని, కొత్త రిక్రూట్‌మెంట్‌చేసుకుంటామనినోటీసులిచ్చి, భయపెట్టి, బెదిరించినా లొంగలేదన్నారు. విజయవాడ ధర్నాచౌక్ శిబిరంలో మహిళలని చూడకుండా అర్ధరాత్రి చీకటిలో,మగ పోలీసులతో నానా భీభత్సం సృష్టించి అరెస్టులు చేసి,200 కిలోమీటర్ల వరకు తీసుకెళ్ళి నడిరోడ్డుపై వదిలేసినా,చివరకు యూనియన్ లేకుండా చేయాలని రకరకాల కుయుక్తులు పన్నినా అంగన్వాడీ వర్కర్లు బెదరలేదన్నారు.ఇన్నిరకాల నిర్బంధాలను,రాష్ట్ర ప్రభుత్వ కుయుక్తులను సంఘం అండతో ఉమ్మడిగా ఉద్యోగులంతా ఒక్కటై ఎదిరించడం అభినందనీయమన్నారు.కార్మికుల ఐక్యత,ఇతర సంఘాల,రంగాల కార్మికుల సంఘీబావం,ప్రజల మద్దతు అవసరమని అంగన్‌వాడీ సమ్మె తెలియజేస్తున్నదన్నారు. సమ్మెకు మద్దతుతెలియజేసినప్రజానీకానికి,వామపక్ష నాయకులకు,ఇతర రాజకీయ పార్టీల నాయకు లకు,ప్రజా సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జూలైలో వేతనాలు పెంచాలని,గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మలిదశ ఉద్యమానికి అంగన్వాడీలు,కార్మిక సంఘాలు సిద్ధం అవుతారని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోఅంగన్వాడివర్కర్స్ హెల్పర్స్ యూనియన్‌సిఐటియు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిద్దగాల్ల శ్రీనివాసులుఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ప్రభావతి సుకుమారి ఓబులమ్మపాల్గొన్నారు.

# నేడు చెన్నూరుకు ఎమ్మెల్యే రాక

**చెన్నూరు మేజర్‌న్యూస్:** నేడు చెన్నూరులో జరిగే వైఎస్అర్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి రానున్నట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు మండలంలోని కొండపేట గ్రామంలో నిర్మించిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారన్నారు.అలాగే మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్అర్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొననున్నట్లు తెలియజేశారు.కావున పై కార్యక్రమాలల్లో గ్రామ సచివాలయ వాలంటీర్లతోపాటు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

# తండ్రి జ్ఞాపకార్థం నాగవరంలో పంతగాని ఉచిత క్యాన్సర్ శిబిరం

**చిట్వేలి మేజర్ న్యూస్ :**
అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నాగవరం గ్రామపంచాయతీ రాష్ట్ర రాజకీయాలలో తనదైన పాత్రలో పోషిస్తూ రాష్ట్ర సాంస్కృతిక విభాగం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనసాగుతూ కీర్తి చేసులైనతండ్రి ఆశయ సాధన కోసం నాగవరం గ్రామంలో క్యాన్సర్ శిబిరాన్ని జనవరి 25వ తేదీ బేస్తవారం రోజున నిర్వహిస్తున్నారు రాజకీయ వారసత్వాన్ని తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ శివప్రసాద్ మామ నుంచి పునికిపుచ్చుకున్న పంతగాని నరసింహ ప్రసాద్ తన సొంత గ్రామం నాగవరం లో చిట్వేలి మండలంలో క్యాన్సర్ తో బాధపడుతున్న అనేక మందికి ఉపశ మనం కలిగించాలని ఉద్దేశంతో క్యాన్సర్ అంటే ఒక భయంకరమైన వ్యాధి కాదు భయాందోళన వీడి క్యాన్సర్ కు కూడా నయమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేయాలని సంకల్పించి చిట్వేలి ప్రాంతమే కాదు నియోజకవర్గం మొత్తం ప్రజలకి మంచి చేయాలని ఉద్దేశంతో ఆయన శిబిరాన్ని ఏర్పాటు చేశారు నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతో నారా లోకేష్ నీ రాజకీయంగా ఆదర్శంగా తీసుకుంటూ అనేక రకాల పద్ధతుల ద్వారా సాంస్కృతిక నాటికల ద్వారా ప్రజల్లో చైతన్యం తెస్తూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు నరసింహ ప్రసాద్ చిట్వేలి లో తన తండ్రి డాక్టర్గా పనిచేసరని ఆయన ఎంత మంది పేద ప్రజలకు వైద్య వృత్తి ద్వారా నిత్యం అందుబాటులో ఉంటూ తనదైన ముద్ర వేసుకున్నాడు అలాంటి తండ్రి ఆశయాలను ఆయన



హుందాతనాన్ని మంచితనాన్ని నరసింహ ప్రసాద్ పునీకి పుచ్చుకున్నాడు నియోజకవర్గ ప్రజలందరూ ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేయడం జరిగింది

# ఆడుదాం ఆంధ్రా ఫైనల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర ఫైనల్ పోటీలను బుధవారం రాజంపేట శాసనసభ్యులు మేడా వేంకట మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలను నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి క్రీడాకారుల ప్రతిభనువెలికితీస్తున్నారని చెప్పారు. కావున క్రీడల్లో పాల్గొన్న వారందరూ కూడా వారి వారి సత్తాను చాటాలని పిలుపునిచ్చారు గెలిచినా ఓడిన అందరూ సమానమేనని చెప్పారు. ప్రస్తుతం రాజంపేటలో నిర్వహించిన ఆడుదాంఆంధ్రవాలీబాల్ పోటీల్లో రాజంపేట నిందలూరు జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయనిఅదేవిధంగాబాలికలకబడిపోటీల్లో నందలూరు రాజంపేట జట్లు ఫైనల్ కు చేరుకున్నాయని బాలుర కబడ్డీ పోటీల్లో అస్తవరము సుండుపల్లె జట్లు ఫైనల్ కు చేరుకున్నాయని చెప్పారు. ఈ పోటీల్లో విజేతలు గాని ఇచ్చిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారులి.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి , శామీర్ భాష, ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం రెడ్డి ఎంపీడీవో ఫణి రాజకుమారి మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాశినాయన మండలంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**కాశి నాయన మేజర్ న్యూస్ :** మండలంలోని సావిశెట్టిపల్లె, కత్తెర గళ్ళ, ఇటుకలపాడు అక్కంగుళ్ల గ్రామలలో సుమారు 235 ఎకరాలకు పైగా అసైన్మెంట్ తో సంబంధం లేకుండా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికిఅప్పనంగా కట్టబెట్టారు.భూ కబ్జాదారుల అక్రమ భూములను రద్దుచేయలేని ప్రభుత్వం డౌన్ డౌన్ నినాదాలు చేశారు.బినామీ పేర్లతో ఉన్న 235 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాల మంజూరు చేసి ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఎం నాయకులు చంద్రశేఖర్ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు...



## ఎన్టీఆర్ ఆర్మీ టీంకు లక్ష రూపాయల బహుమతిని అందజేసిన రితేష్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గ స్థాయిలో బిజీ వేముల వీరారెడ్డి కళాశాల మైదానంలో మన రితేష్ అన్న క్రికెట్ లీగ్ టోర్నమెంటును నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు విజయమ్మ కుమారుడు యువ నాయకులు రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపుగా పది రోజులపాటు క్రికెట్ పోటీలు జరిగాయి. చివరగా బుధవారం బద్వేల్ రాయల్ బుల్లెట్ కాశినాయన మండలం ఆనం వారి పల్లెకు చెందిన ఎన్టీఆర్ ఆర్మీటీం లు తలపడగా ఎన్టీఆర్ ఆర్మీ టీం విజయం సాధించి మొదటి బహుమతిని అందుకోవడం జరిగింది..అనంతరం బద్వేల్ యువనాయకులు రితేష్ రెడ్డి మొదటి బహుమతి ఒక లక్ష రూపాయలు రెండవ బహుమతి యాభై వేల రూపాయలు, మూడవ బహుమతి 25 వేల రూపాయలు ,ట్రోఫీనీ అతని చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

## ముదివేడు టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం..

– కలిచర్ల యువకునికి తీవ్ర గాయాలు....



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కురబలకోట మండలంలోని ముదివేడు టోల్ ప్లాజా వద్ద బైకు లోంచి పడి ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఇందుకు సంబంధించి ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.. పెద్దమండెం మండలం, కలిచర్ల బండమీద వీధికి చెందిన సయ్యద్ సాహెబ్ వల్లి (30) సొంత పని మీద ద్విచక్ర వాహనంలో మంగళవారం సాయంత్రం మదనపల్లి కు వచ్చాడు. పని ముగించుకుని స్థానికంగా పూటుగా మద్యం తాగి బైకులో తిరిగి స్వగ్రామానికి వెళుతూ, మార్గమధ్యంలోని ముదివేడు టోల్ ప్లాజా స్పీడు బ్రేకర్ వద్ద బైకు ను కంట్రోల్ చేయలేక పడ్డాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాదితున్ని టోల్ ప్లాజా సిబ్బంది టోల్ ప్లాజా అంబులెన్స్ లోనే హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు. దీంతో బాధితునికి ప్రాణపాయం తప్పడంతో కోలు కుంటున్నాడు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల నుంచే టిడిపి పార్టీ ఆవిర్భావం

టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్** : పేదల బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించడం జరిగిందని జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దముడియం మండలం సంబంధించి జయహో బిసి క్షేత్రస్థాయిలో బీసీ సంవత్సరం గుర్తించి ఆ సమస్యలు పరిష్కరించిన వాడే నాయకుడని ఆయన అన్నారు బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దముడియం మండలం కు సంబంధించిన బిసి



సమావేశానికి హాజరైన బీసీ నాయకులు

క్షేత్రస్థాయిలో బీసీల సమస్యలు గుర్తించి వారి నుండే నాయకుల్ని వెలికి తీసే కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పుట్టుకనే బడుగు బలహీన వర్గాలనుంచి పుట్టిందని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు శ్రీ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు బీసీలకు తగిన ప్రాముఖ్యత కల్పిస్తూ బీసీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ లో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చే వారికి అన్ని విధాల అండగా నిలవాలని నిశ్చయించుకుంది.తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఉన్న ఈ సైకో జగన్ ప్రభుత్వం బీసీలకు ఏ ఒక్క మేలు



బీసీల సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

చేయకపోగాబీసీలనుపట్టించుకున్నా పాపాన పోలేదు. ఈసైకో జగన్ ప్రభుత్వాన్ని దించాలని కోరారు. బీసీలుఅంతాఏకమైమరలచంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని రాష్ట్రంలో బీసీలు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి . బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల కొండయ్య. జిల్లా అధికార ప్రతినిధి పొన్న తోట శ్రీనివాసులు పెద్దముడియం మండలం పరిధిలోని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుకాణ యజమానిపై అల్లరి మూకల దాడి

– గాయపడ్డ వృద్ధుడి పరిస్థితి విషమం..

– ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు...



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** దుకాణం యజమానిపై హత్యాయత్నానికి పాల్పడ్డ ముగ్గురిపై మదనపల్లి తాలూకా పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. సీఐ ఎన్. శేఖర్ కథనం మేరకు.. మండలంలోని, కొత్త ఇండ్లు మునిసిపల్ పార్కు, భవాని నగర్ లో కాపురం ఉంటున్న అంగడి యజమాని సయ్యద్ భాష పై అదే ప్రాంతానికి చెందిన షబ్బీర్, షాజహాన్ మరి కొంతమంది సోమవారం అర్ధరాత్రి చిల్లర దుకాణంలో వస్తువులు కొనుగోలు చేశారు. చిల్లర కోసం యజమానిపై షబీర్, షాజహాన్ గొడవ పడి రాడ్ తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అపస్మారక స్థితికి చేరుకున్న బాధితులని కుటుంబీకులు వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమించడంతో, మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుత అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు ఘటనపై తాలూకా సిఐ ఎన్ శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సమస్యలపై ప్రశ్నిస్తే, పోలీసు నోటీసులా

–ప్రభుత్వాన్ని నిలదీసిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్

**కలసపాడు మేజర్ న్యూస్ :** బద్వేల్‌లో సమస్యలపై ప్రశ్నిస్తే పోలీసుల చేత నోటీసులు, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం ఏంటని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.జనవరి 25వ తేదీ విజయవాడలో జరిగే మునిసిపల్ ఉపాధ్యాయుల ధర్నాకు వెళ్ళకూడదంటూ తమ పాఠశాలకు వచ్చి పోలీసులు నోటీసులు జారీ చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని దీర్ఘకాలంగా ప్రభుత్వానికి పలుమార్లు ప్రాతినిధ్యాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలను నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించలేదన్నారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టకపోవడం మూలాన మున్సిపల్ ఉపాధ్యాయుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మునిసిపల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయ పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని, దీంతోపాటు మునిసిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలను ప్రారంభించాలని, గతంలో ఉన్న పీఎఫ్ అకౌంట్ నుండి డబ్బులు డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్స్ ప్రస్తుత డిడిఓ లకు అటాచ్ చేయాలని, అద్దె భవనాలలో నిర్వహిస్తున్న పాఠశాలలకు అద్దె చెల్లించాలని, కరెంటు బిల్లుల బకాయిలను చెల్లించాలని, మున్సిపల్ పాఠశాలలో నాన్ టీచింగ్ నియ మకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అధికారులకు ఎన్నో మార్లు ప్రాతినిధ్యాలు చేశామన్నారు. ప్రాతినిధ్యాలు చేసినప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారే తప్ప, సమస్యలను పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు యుటిఎఫ్ ధర్నాకు పిలుపునిస్తే సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా యూటీఎఫ్ నాయకు



లను, ఉపాధ్యాయులను నిర్బంధించడం, నోటీసులు జారీ చేయడం తగదన్నారు. సమస్యలను పరిష్కరించకుండా పోలీసుల ద్వారా ఉద్యమాలను నిలువరించాలనుకుంటే ఈ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. నిర్బంధాలు ప్రయోగిస్తే తమ ఉద్యమం ఆగదని, మరింత తీవ్రతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## లక్కిరెడ్డిపల్లి కమ్యూనిటీ ఆసుపత్రిలో అత్యాధునిక సర్జరీలు ప్రారంభం

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లెలో ఆరు కోట్ల రూపాయలతో కమ్యూనిటీ ఆసుపత్రి నిర్మించి అందులో అన్ని రకాల జబ్బులకు ఆపరేషన్లకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి సూపర్డెంట్ ధరణి కుమార్ తెలిపారు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకోవచ్చు అన్నారు. ముఖము సర్జరీలు కనితలు మొలలు వరిబీజం అపెండిసైటిస్ ఆపరేషన్లు చేయుటకు పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు గర్భవతులు పిల్లలు కాన్పులు కూడా చేయించి ఇంటికి సురక్షితంగా తల్లి పిల్లలను చేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు సులోచన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

